# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం 30-4-2024 | సంపుటి: 17 సంచిక: 50 పేజీలు: 12 వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

**సీబీఐ దర్యాప్తుపై స్టేకోరిన మమత ప్రభుత్వం**

**వ్యక్తుల ప్రయోజనాలకోసం కోర్టులను ఆశ్రయిస్తారా?**

**తీవ్రంగా మందలించిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ,ఏప్రిల్29: సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయ స్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది.

మిగతా 2లో..

## మాదిగలను మోసంచేసిన రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ ద్రోహంపై 4న దీక్ష: మందకృష్ణ**



హైదరాబాద్,ఏప్రిల్29: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండి పడ్డారు. రేవంత్ మాదిగలకు

మిగతా 2లో..




# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

## గత గ్యారెంటీలకే దిక్కులేదు

## కొత్త గ్యారెంటీల్లో నమ్మకంలేదు

## కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్



బెంగళూరు,ఏప్రిల్29: మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు.. కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోడీ మోసం చేశారన్నారు. కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో

మిగతా 2లో..

ఎన్నికల్లో గెలిచేందుకు, ప్రత్యర్థుల్ని ఇరుకున పెట్టేందుకు ఈడీ, సీబీఐని వాడుకోవడం మోదీకి అలవాటేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులు వచ్చిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కర్నాటకలో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై ఆయన స్పందించారు. ఓటుతో మోదీ, అమిత్‌షాకు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.బీజేపీపై పోరాడే వారికి అమిత్ షా నోటీసులు పంపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీను ప్రశ్నించాననే కారణంతోనే తనకు నోటీసులు పంపినట్లు వెల్లడించారు. ఢిల్లీ పోలీసులు పంపిన నోటీసులకు ఎవ్వరూ భయపడేవారెవరు లేరని.. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీని తప్పకుండా ఓడించి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## నరేంద్ర మోడీ అజ్మీరా సీతారామ్ నాయక్‌ను

# ఆశీర్వదించండి



**-మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల బహిరంగ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా**

**-మండుటెండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలి వచ్చిన బీజేపీ శ్రేణులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ): మహబూబాబాద్ జిల్లాలో బిజెపి బహిరంగా సభ జరిగింది సభలో నడ్డి మాట్లాడుతూ -ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలుగా దేశ ప్రజలకోసం చేసిన మంచి పనులు ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థ గా నిలిపారని, దేశ ప్రజలందరికీ మేలుచేసే బీజేపీ కి ఓటు వేసి మూడోసారి ప్రధానమంత్రిగా మోడీని, మహబూబాబాద్ లోక్ సభ ఎంపీ గా అజ్మీరా సీతారాం నాయక్ ను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పిలుపు నిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన బీజేపీ జనజాతర ఎన్నికల బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్

మిగతా 12లో..

## అమిత్‌షాకు సంబంధించి

# ఫేక్ వీడియో..

### సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

### మే1 విచారణకు రావాలని ఆదేశాలు

### ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

### ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో దాడులు

### ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన




న్యూఢిల్లీ,ఏప్రిల్29: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు.

మిగతా 12లో..

## బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

**కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్29: లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి

మిగతా 12లో..



## కెన్యాలో ఘోర ప్రమాదం..

**డ్యామ్ కూలి 42 మంది మృతి**

**మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం**

రిఫ్ట్‌వ్యాలీ,ఏప్రిల్ 29: కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ డ్యామ్ కూలడంతో సుమారు 42 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఆఫ్రికా దేశమైన కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ

మిగతా 12లో..

## విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

**జైపూర్, నాగ్‌పూర్, గోవాలో భద్రత కట్టుదిట్టం**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: జైపూర్, నాగ్‌పూర్, గోవాలలోని విమానాశ్రయాలకు సోమవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని, క్షుణ్ణంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని అధికారులు కోరారు. ఇది బూటకపు ఈమెయిల్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈమెయిల్ పంపిన వారిని కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. చాలా విమానాశ్రయాలకు ఇలాంటి ఈమెయిల్‌లు వచ్చిన రెండు రోజుల తర్వాత ఇది బూటకమని తేలింది. గోవాలోని దబోలిమ్ విమానాశ్రయానికి వారి అధికారిక ఈమెయిల్‌కి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో బాంబ్ స్క్వాడ్ సోదాలు నిర్వహించారు. ఆ తరువాత విమానాశ్రయ

మిగతా 12లో..


## హైదరాబాద్‌లో నీటి కొరత తీవ్రం

**ఓయూ హాస్టల్ల మూసివేతకు వార్డెన్ నిర్ణయం**

హైదరాబాద్,ఏప్రిల్29: హైదరాబాద్‌లో రోజురోజుకు నీటి కొరత తీవ్రం అవుతోంది. ఇప్పుడు దాని ప్రభావం ఉస్మానియా యూనివర్శిటీపై పడింది. నీటి కొరత కారణంగా ఉస్మానియా యూనివర్శిటీ హాస్టల్స్ మూసివేస్తున్నట్టు వార్డెన్ ప్రకటన జారీ చేశారు. మే ఒకటో తేదీ నుంచి హాస్టల్స్, మెస్ మూసివేస్తున్నట్టు ఓ ప్రకటన వెలువడింది. ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.

మిగతా 12లో..





## రాష్ట్రంలో భయంకర

# అనిశ్చితి

### -అప్పుడు వరికోతలు - ఇప్పుడు కరంట్ కోతలు

### -రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలంటే బిఆరెస్ కు శక్తి కావాలి

### -గోదావరి, కృష్ణ ను తన్నుకుపోతామంటున్నరు

### -బిజేపికి 200 గగనమే...

### -కాంగ్రెస్ కు ఓట్లే ముఖ్యం - ప్రజల సమస్యలు గాలికే

### మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి. బిజేపి వేసే ఓట్లు గోదారిలోకే పోతాయని, కాంగ్రెస్ కు వేస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు చూస్తున్నారని బిఆరెస్ అధినేత కేసిఆర్ అన్నారు... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లాపరిషత్ కూడలిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు... కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు 4నెలలకే కాంగ్రెస్ చేతిలో వెలవెల పోయిందన్నారు...

మిగతా 12లో..



## నిరంతర ప్రజాసేవే లక్ష్యం

### నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు

### ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

### ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

న్యఢిల్లీ,ఏప్రిల్ 29: సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు

మిగతా 2లో..

**మోడీ బహిరంగంగా పోరాడుతాడు**

**వెనక నుంచి దాడి చేయడంపై నమ్మకం లేదు**

**బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్‌పై మోడీ కీలక వ్యాఖ్యలు**

2లో



## ముగిసిన నామినేషన్ల ఘట్టం

**17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు**

హైదరాబాద్,ఏప్రిల్29: తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఏపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్ట్రాల్లో మే 13 న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్

మిగతా 12లో..



# సంపాదకీయం


## మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!

మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరనో ఐదేళ్లు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామీ లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జిఎస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా– ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగు తున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్‌గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నిలకను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్టాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్పాలి.

## మోడీని పోటీ చేయకుండా చేయాలి

### పటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై



అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తి సచిన్ దత్తా ఆయన వినతిని కొట్టివేశారు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను 'చొరబాటుదారులు' అనడానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. 'తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కలేసి, సంపద సమాచారాన్ని సేకరించి, దానిని పున:పంపిణీ చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది. వారు ఎవరికి పున:పంపిణీ చేస్తారు? ఇదివరలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ సంపదపై ముస్లింలదే ప్రధాన హక్కు అని అన్నారు' అని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'మీ కష్టార్జితం చొరబాటుదారులకు పోవాలా? దానిని మీరు ఆమోదిస్తారా?' అని కూడా మోడీ ప్రసంగంలో ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల సంఘం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. స్టార్ ప్రచారకులు తమ ప్రసంగంలో సంయమనం పాటించాలని పేర్కొంది.

# నిరంతర ప్రజాసేవే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ.
కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఎలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు. తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వితంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

## మోడీ బహిరంగంగా పోరాడుతాడు

### వెనక నుంచి దాడి చేయడంపై నమ్మకం లేదు

### బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్‌పై మోడీ కీలక వ్యాఖ్యలు



బాగల్‌కోట్,ఏప్రిల్ 29: కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ పాకిస్తాన్‌పై బాలాకోట్ వైమానిక దాడుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం బాగల్ కోట్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన.. "వైమానిక దాడుల గురించి పాక్ అధికారులకు తెలియజేసిన తర్వాతే మీడియాకు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని బలగాలను కోరాను, అయితే, వారు తన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. నేను బలగాలను వెచి ఉండాలని కోరాను, వారు ఫోన్ తీసుకున్న తర్వాత విషయాన్ని తెలియజేశాను. మోడీ వెనుక నుంచి దాడి చేయడాన్ని నమ్మడు. బహిరంగంగా పోరాడుతాడు" అని అన్నారు.ఎన్నికల్లో ఓడిపోతామనే ఆలోచనలో ఉన్న వ్యక్తులు టెక్నాలజీని ఉపయోగించి నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని ప్రధాని అన్నారు. "వారు ఏఐ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారు, సోషల్ మీడియాలో నా వాయిస్‌తో తప్పుడు విషయాలను చెబుతున్నారు. ఇది పెద్ద ముప్పును సృష్టిస్తోంది" అని చెప్పారు. ఇలాంటి వీడియోలు వస్తే పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు తెలియజేయాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ ఓటు మోడీని బలపరుస్తుందని, ఆపై దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, దేశాన్ని తయారీ రంగానికి కేంద్రంగా, నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం అని మోడీ అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బెంగళూర్‌ని టెక్ హబ్ నుంచి ట్యాంకర్ హబ్‌గా మార్చారని, నగరంలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ట్యాంకర్ మాఫియాకు ప్రభుత్వం సాయం చేసిందని దుయ్యబట్టారు. ట్యాంకర్ మాఫియా కాంగ్రెస్‌కి కమీషన్ చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో బీజేపీ నేత బీఎస్ యడియూరప్ప, బీజేపీ అభ్యర్థులు, బాగల్‌కోట్, విజయపుర ఎంపీలు పీసీ గడ్డిగౌడర్, రమేష్ జిగాజినాగి తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో భారీగా హిమపాతం

శ్రీనగర్,ఏప్రిల్29:ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతోపాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్-లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో వరద ముప్పు ప్రమాదం లేదని కాశ్మీర్‌లోని నీటిపారుదల, వరద నియంత్రణ (ఐ అండ్ ఎఫ్‌సి) విభాగం ప్రజలకు హామీ ఇచ్చింది. వాతావరణ పరిస్థితిని తమ డిపార్ట్‌మెంట్ చురుకుగా పర్యవేక్షిస్తున్నదని, ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. జీలం నది, ఇతర నీటి వనరులలో నీటి మట్టాన్ని గంట ప్రాతిపదికన అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. జీలం నది, చుట్టుపక్కల నివసించే ప్రజలు, పర్యాటకులకు శ్రీనగర్ పరిపాలన అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో వరద నియంత్రణ గది ద్వారా జారీ చేయబడిన ఫోన్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. ప్రతికూల వాతావరణం, హిమపాతం హెచ్చరిక కారణంగా కుప్వారాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అయితే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మాత్రం డ్యూటీలో ఉంటారు. ఘూంబన్-గుల్ రహదారిపై ల్యాండ్ స్లైడ్లు నిరంతరం జరుగుతున్నాయి. అనేక కిలోమీటర్ల మేర భూమి కుంగిపోయింది. రాంబన్‌కు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెర్నోట్ గ్రామంలో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ల్యాండ్ స్లైడ్ తరువాత స్థానిక పరిపాలనఅధికారులు చాలా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

మొదటిపేజీ తరువాయి..

కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## రాయ్‌బరేలికోసం కాంగ్రెస్ వ్యూహాలు

### 24మందితో స్పెషల్ టీమ్ ఏర్పాటు

### ప్రియాంకను రంగంలోకి దింపేందుకు రంగం సిద్ధం

లక్నో,ఏప్రిల్29: ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇందుకోసం సర్వశక్తులు ఒడ్డేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను రాయబరేలి నుంచి తొలిసారి ఎన్నికల బరిలోకి దింపేందుకు ముందస్తుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఎలక్షన్ మేనేజిమెంట్ కోసం 'స్పెషల్ 24' టీమ్‌ను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, 24 మంది మంది సభ్యుల ఈ కమిటీలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ ప్రతినిధులు ఉంటారు. ఇందులో ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులకు చోటు కల్పించారు. అదనంగా ఐదుగురు కాంగ్రెస్ ప్రముఖులతో ఒక బ్యాకప్ టీమ్ కూడా ఉంటుంది. రాయబరేలిలో ఎన్నికల అంచనాల కోసం ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలుతో పాటు, ఐటీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. రాయబరేలి ఎన్నికల కోసం సోనియాగాంధీ ఏర్పాటు చేసిన 'స్పెషల్-24' సమన్వయ కమిటీలో ఆమెతో పాటు ఆమె ప్రతినిధులుగా కె.ఎల్.శర్మ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంకజ్ తివారీ, కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు ధీరజ్ శ్రీవాస్తవ, రాయబేరిలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సుశీల్ పసి, హర్జాండ్‌పూర్ మాజీ ఎమ్మెల్యే సురేంద్ర విక్రమ్ సింగ్, సదర్ సీటు మాజీ అభ్యర్థి డాక్టర్ మనీష్ సింగ్ చౌహాన్, సెరెని అసెంబ్లీ అభ్యర్థి సుధా ద్వివేది, ఊంచహార్ అభ్యర్థి అతుల్ సింగ్, రాయబరేలి నగర్ పాలిక చైర్మన్ శత్రోహన్ సోంకర్, లాల్ గంజ్ నగర్ పంచాయతీ చైర్మన్ సరితా గుప్తా, మాజీ నగర పాలిక చైర్మన్ ఎం.ఇలియాస్, ఏఐసీసీ మాజీ సభ్యుడు కల్యాణ్ సింగ్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేత వీకే శుక్లా ఉన్నారు. కాగా, పార్టీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్, ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జి అవినాష్ పాండే, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ఆరాధనా మిశ్రాలు ఎన్నికల ప్రధాన వ్యూహకర్తలుగా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యాహకర్తల్లో ఒకరుగా ఉంటూ పార్టీకి ఇటీవల గణనీయమైన విజయాలు సాధించి పెట్టిన సునీల్ కనుగోలు సైతం రాయబరేలి ఎన్నికల్లో మరోసారి వ్యూహకర్తగా తన సత్తా చాటుకోనున్నారు. ప్రియాంక గాంధీ అభ్యర్థిత్వంపై ఆసక్తి పెరుగుతున్నట్టు ఆయన జరిపిన ప్రాథమిక సర్వేలో తేలినట్టు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర సమయంలోనూ కనుగోలు టీమ్ సర్వే జరిపింది.



రాయబరేళి ఎన్నికల్లోనూ ఇప్పుడు ఆయన తన వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 80 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రాయబరేలి నియోజకవర్గం కాంగ్రెస్‌కు పెట్టని కోటగా నిలుస్తూ వచ్చింది. రాయబరేలిలో 5 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఈ నియోజవర్గానికి ప్రాతినిధ్య వహించిన సోనియాగాంధీ ఈ ఏడాది రాజ్యసభ సీటుకు మళ్లారు. సోనియాగాంధీకి ముందు రాయబరేలి నియోజకవర్గానికి ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించారు. 2004 నుంచి సోనియాగాంధీ ఇక్కడ ఓటమి ఎరుగని నేతగా నిలిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ నుంచి గెలిచిన ఏకైక ఎంపీ కూడా సోనియాగాంధీనే కావడం విశేషం.

## కాంగ్రెస్‌కు అభ్యర్థి వెన్నుపోటు

### బిజెపి మాయలో పడి నామినేషన్ ఉపసంహరణ

ఇండోర్,ఏప్రిల్29: లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్‌ను సోమవారంనాడు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ ఉపసంహరణ కోసం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మండోలాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని కలవరపాటుకు గురిచేసింది. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లాల్వానిపై బమ్‌ను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నిలబెట్టింది. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌ను బమ్ ఉపసంహరించున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి బమ్‌ను స్వాగతిస్తున్నామంటూ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ సారథ్యంలో అక్షయ్ బాంత్ బమ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామంటూ ఆయన పోస్ట్ చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, విదిశ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం కాంగ్రెస్ పార్టీకి చురకలు వేశారు. అభ్యర్థులు సైతం పార్టీలో ఇమడలేని పరిస్థితిలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (కాంగ్రెస్)లో ఉందని ఆయన విమర్శించారు. మే 13న ఇండోర్‌తో సహా రాష్ట్రంలోని 7 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న మొదటి, రెండో విడత ఎన్నికలు జరుగగా, తదుపరి రెండు విడతలు మే 7, మే 13న జరుగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంటరీ ప్రాతినిధ్యం ప్రకారం 29 లోక్‌సభ స్థానాలతో మధ్యప్రదేశ్ 6వ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది.

## మాదిగలను మోసంచేసిన రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

చేసిన ద్రోహంపై మే 4న దీక్ష చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇవాళ మంద కృష్ణ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు మాదిగలు ప్రధాన పాత్ర పోషించారు అని మంద కృష్ణ



తెలిపారు. తన గెలుపునకు మాదిగలు సహకారం అందించారని స్వయంగా రేవంత్ చెప్పారు. రేవంత్ రెడ్డి వల్ల మోత్కుపల్లి నర్సింహులకు తీవ్ర అవమానం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ నుంచి మాదిగలకు ప్రాధాన్యం లేకుండా పోతుంది. మాలలతో కుమ్మక్కై మాదిగలకు రేవంత్ అన్యాయం చేస్తుండు. కడియం కులం గురించి విచారణ జరపాలని గతంలో రేవంత్ అన్నాడు. వరంగల్‌లో ఎంతో మంది మాదిగ జాతి నాయకులు ఉండగా, కడియం కావ్యకు టికెట్ ఎందుకు ఇచ్చారు..? తెలంగాణలో ఉండే మాదిగలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీపై నిరసన తెలపాలి. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్షకు పిలుపునిస్తున్నాం. రేవంత్ రెడ్డి రాజకీయ మూల్యం చెల్లించుకొక తప్పదు అని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

## సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి..

సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

## రఫాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

రఫా,ఏప్రిల్29: గతేడాది అక్టోబర్ లో మొదలైన ఇజ్రాయెల్ – హమాస్ మధ్య యుద్ధం ఆగడం లేదు. తాజాగా.. ఇజ్రాయెల్ వైమానిక దళాలు గాజాలోని రఫా నగరంలో మూడు ఇళ్లపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 13 మంది మరణించగా.. కొందరు గాయపడినట్లు అక్కడి వైద్యులు వెల్లడించారు. హమాస్ మాత్రం ఈ దాడుల్లో 15మంది మరణించినట్లు మీడియాకు తెలిపింది. ఇజ్రాయెల్ జరిపే దాడుల నుంచి తప్పించుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రఫాలో తలదాచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణకు సంబంధించి ఈజిప్ట్ ఆతిథ్యం ఇచ్చిన హమాస్ నాయకులతో చర్చలు జరిగే అవకాశం ఉన్న సమయంలో ఈ బాంబు దాడి జరిగింది. హమాస్ ను నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో ఇప్పటి వరకూ 34 వేలమందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. వీరిలో 70 శాతం మంది వృద్ధులు, పౌరులతో పాటు 90 మందికి పైగా జర్నలిస్టులు ఉన్నారు. ఉన్నారు. 23 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఖలీల్ అల్–హయా నేతృత్వంలోని హమాస్ అధికారులు కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చిస్తారని, ఇందులో ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నాయని హమాస్ అధికారులు చెబుతున్నారు.

**In the Court of Junior Civil Judge at Adilabad (T.S)**
**O.S. No. 90 /2018**

Between:
IDBI Bank Limited ......Plaintiff.
And
Sayyad Naseemuddin & others ... Respondents.

To
Sayyad Naseemuddin S/o Sayyad Aleemuddin
Age: 52 Yrs, Occ: Business,
R/o H. No. 4-4-24/2/64. Rickshaw Colony,
Adilabad-504001.

Whereas, the Plaintiff has instituted a suit for the recovery against you for Rs. 86,821/-.

You are here by required to appear to in this court on 10-05-2024 at 10-30 A.M in person or by pleader duly instructed able to answer all material question relating to the above proceeding.

Also take notice that in default of your appearance on the aforesaid day these issues will be settled and the petitioner hear and determined in your absence. You shall also bring with you or send by your pleader any document on which intend to rely in support of defense, you are required to file a written statement in the court.

Sd/-
**Bipin Kumar Patel**
Advocate for the petitioner,
ADARSH Building, N.H.No.7, Adilabad.
Mobile: 09440005500

Dt:06-02-2024

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణపూర్ పట్టణంలోని 14, 15వ వార్డులలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ



ప్రచారంలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంటింటీకి వివరిస్తూ ప్రచారంలో తెలియజేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, కనకం వెంకటేశ్వర్లు, ఆకుల రాజయ్య, సంఘ బుచ్చయ్య, కొక్కుల సతీష్ , మోకానపల్లి రామకృష్ణ, అఫ్జల్ లాడెన్, పలిగిరి కనకరాజు, పూల్లూరి కళ్యాణ్, ఉప్పులపు సురేష్, సంగ రవి, దాసరపు సత్యపాల్ ,రాం సాయి, నల్లూరి రాజు, కుర్మా సురేందర్, వేల్పుల సత్యం ,ఆకుల వెంకటస్వామి, మహిళ నాయకురాళ్లు పుష్ప, శారద, దీపా, సునీత, సృజన, కమల, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చేయాలి

– అదనపు కలెక్టర్ మోతిలాల్

ప్రజాజ్యోతి ఏప్రిల్ 29(చెన్నూరు):
రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో వడ్లు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు



సూచించారు. సోమవారం రోజున భీమారం, చెన్నూరు మండలాల్లో పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్లు కొనుగోలు చేసే క్రమంలో రైతులను మోసం చేస్తే సహించేది లేదని, నిబంధనల ప్రకారమే వడ్లు కొనుగోలు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సందేహాలకు 8143876383 సంప్రదించండి

ఎన్నికల పరిశీలకుడు జూదావర్ వివేకానంద

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి):



ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద లోక్ సభ ఎన్నికల సందర్భంగా అది లాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబందించి ఏమైనా సందేహాలు, ఫిర్యాదులకు సెల్ నెం. 8143876383 కు సంప్ర దించ వచ్చని, నేరుగా సంప్ర దించాలనుకునేవారు ఉదయం 9.00 గంటలు నుండి 10.00 గంటల వరకు పెన్ గంగా గెస్ట్ హౌస్ లో సంప్రదించవచ్చని ఎన్నికల వ్యయ పరిశీలకులు తెలిపారు.

## జోరుగా సాగుతున్న ఉపాధి పనులు

నేరడిగొండ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి):
జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు నీటి వనరుల లభ్యతపై గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో అటవీ ప్రాంతాలలో కందకాల తవ్వకం పనులను నేరడిగొండ లో జరుగుతున్న పనుల పర్యవేక్షణను ఎంపీడీవో రాజు వీర్, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని క్షేత్ర సహాయకులు లత తెలిపారు , అనంతరం ఎంపీడీవో ఉ





పాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయి ఉదయం పూట సకాలంలో పనులకు అన్ని సౌకర్యాలతో సేద తీరడానికి సామీయాణాలు, ఎండ తీవ్రతకు డిహైడ్రేషన్ కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పని ప్రదేశాలలో ఉంచడం జరిగిందని ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచి పని చేయడం జరుగుతుందని, కావలసినన్ని రోజులు పని దినాలను కల్పిస్తామని, ఈ కందకాల నిర్మాణం వల్ల నీటి సామర్థ్యం పెరుగుతుందని, నీటి నిల్వ ఉండడం వల్ల పశుసంపదకు నీటి కొరత లేకుండా పశుగ్రాసం అభివృద్ధి చెంది అటవీ సంపదకు కొదవ లేకుండా ఉంటుందని అన్నారు,కూలీలకు అవసరమైన, త్రాగునీరు, అందుబాటులో ఉంచాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు, జరుగుతున్న పనులపై పలు సూచనలు చేశారు, ఎంపీడీవో తో పాటు సాంకేతిక సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# ఆత్రం సుగుణ ని బారి మెజారి టీ తో గెల్పించండీ

## సుంకిడి రోడ్ షో లో మంత్రి సీతక్క

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
పేద కుటుంబం నుంచి వచ్చిన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని బారి మెజారి టీతో గెలిపించి పార్ల మెంట్ కు పంపాలని తెలంగా ణ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నా రు. తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జరిగిన రోడ్ షో లో మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి



సుగుణ ప్రజా సమస్యలు పట్ల అవగా హన ఉందని, పార్లమెంటులో ఒక ప్రశ్నించే గొంతుక అయి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయగలదని అన్నారు. అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి,పాల్గొని ప్రచారం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణ ని గెలిపించాలని కోరారు. ఆదివాసీ బిడ్డకు అవ కాశం ఇచ్చి పార్లమెంట్ కి పం పాలని అన్నారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఒక మహిళకు టికెట్ ఇచ్చిందని అసెంబ్లీ ఇన్ చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నా రు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ అని, బీ ఆర్ఎస్ పని ఎప్పుడో అయి పోయిందని అన్నారు. రెండు కోట్ల ఉ ద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన బీజేపీ, మోడీ సర్కా ర్ పదేండ్లలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారని ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ఎవరు ఏమిటో వారికి పక్కా తె లుసని అన్నారు. అందుకే రా ష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఘోరి కట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నా రు. ఇప్పుడు అలాగే బీజేపీ ని కూడా ఓడించి తీరాలన్నారు. తన ప్రశ్నించే గొంతు ఆగదని అన్యాయాన్ని



ప్రశ్నిస్తూనే ఉం టానన్నారు. కాంగ్రెస్ పార్టీనే అనేక సంక్షేమ పథకాలు తీసు కొచ్చిందని చెప్పారు. అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో కూ డా ఏర్పడేలా అందరం కృషి చె య్యాలన్నారు. మోదీ ప్రభుత్వా న్ని ఓడిద్దామా అన్న ప్రశ్నకు జ నం నుండి ఓడిద్దామని పెద్ద ఎత్తున ప్రతిస్పందన వచ్చింది. గాంధీ కుటుంబం త్యాగాల కు టుంబమన్నారు. ఇక్కడ ఆత్రం సుగుణనుని గెలిపించాలని, సుగుణక్క ఇప్పటికే సర్వేలో మూడు పాయింట్లు ముందుం దని ఇంకొంచెం కష్ట పడితే బీజే పీని ఓడించి కాంగ్రెస్ గెల్చుదు ఖాయమన్నారు. ఈ కార్యక్ర మంలో బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, తలమడుగు జడ్పీటీ సీ గోక గణేష్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# రైతు రుణమాపీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్: మంత్రి సీతక్క

## బేల మండలంలో విస్తృత ప్రచారం

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
రైతు రుణమాఫీకి కేరాఫ్ అడ్ర స్ కాంగ్రెస్ పార్టీ అని, త్వరలోనే ఇచ్చిన హామీని తప్పక అమ లు చేస్తామని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నా రు. కానీ



కొందరు అసత్య ప్రచా రాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వా న్ని బద్నాం చేయాలని చూస్తు న్నారని, అలాంటి వారి మాట లు నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకుంటా మని, కడుపులో పెట్టుకుని చూసుకుంటామని స్పష్టం చేశారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని ఆమె పేర్కొన్నా రు. పార్లమెంట్ ఎన్నికల్లో భా గంగా బేల మండలకేంద్రంలో అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివా సరెడ్డి నేతృత్వంలో విస్తృతంగా పర్యటించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ప్రచా రం చేశారు. బేలకు చేరుకోగానే వారికి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నా రు. అభివాదం చేస్తూ ముందు కుసాగారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దే శించి మాట్లాడారు. దాదాపు 84 లక్షల మందికి రైతుబంధు పడిందని, మరో నాలుగు లక్షల మందికి త్వరలోనే డబ్బులు ఖాతాల్లో జమ చేస్తామని తెలి పారు. ఇవాళ రిజర్వేషన్లను రద్దు చేయడానికి బీజేపీ ప్రయ త్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేవుడు పేరు చెప్పుకుని బీజేపీ రాజకీ యం చేస్తోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజ కీయంగా పబ్బం గడుపుకుం టోందన్నారు. నీచమైన రాజకీ యాలు చేయడం బీజేపీకే చెల్లుతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ చేస్తుందే చెబు తుందని, అది చేసి చూపిస్తుంద ని అన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటినీ అమలు చేశామన్నారు. అనంతరం అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డను గెలిపించుకోవా ల్సిన బాధ్యత



మనందరిపై ఉందని అన్నారు. గత ప్రభు త్వానికి చెంప చెల్లుమనేలా ప్రజలు తీర్పునిచ్చి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించారని అన్నా రు. అదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపుని చ్చారు. వచ్చే నెల మే 13న పోలింగ్ బూత్‌లకు వెళ్లి కాంగ్రె స్ పార్టీకే తమ ఓట్లు గుద్దాలని, ప్రత్యర్థుల బాక్సులు బద్దలైపో వాలంటూ పార్టీ శ్రేణులు, ప్రజ ల్లో జోష్ నింపారు. ఆ తర్వాత ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మాట్లాడుతూపేదలు, బడులు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిత్యం తపన పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బడులు, గుడులు కట్టించడంతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఏమీ చేయని బీఆర్ఎస్‌కు ఓటు వే స్తారా అన్ని చేసినా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతారా ప్రజలే నిర్ణయించాలన్నారు. అనేక హామీలిచ్చి విస్మరించిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను ఓట్లు అడగానికి వచ్చినప్పుడు నిల దీయాలన్నారు. పదేండ్లలో ఏంచేశారో ప్రశ్నించాలన్నారు. పేదింటి ఆడబిడ్డగా, మీఆడ పడుచుగా భావించి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పార్ల మెంట్‌లో గొంతెత్తి నినదిస్తాన న్నారు. ప్రజలతోనే మమేకమై పనిచేస్తానని తెలిపారు.

# ఆదిలాబాద్ బరిలో 12 మంది

## ఒక అభ్యర్థి నామినేషన్ ఉప సంహారణ

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
ఎస్టీ రిజర్వుడు అయిన అది లాబాద్ పార్లమెంట్ నియో జవ ర్గానికి నామినేషన్లు సమర్పించి న వారిలో సోమవారం ఒక్కరు నామినేషన్ 1 ఒక అభ్యర్థి తమ నామినేషన్ ను ఉపసంహరించు కానున్నా రు. దీంతో అదిలాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గానికి ఎన్ని కల బరిలో 12 మంది అభ్యర్థు లు ఉన్నారని ఎన్నికల రిటర్నిం గ్






ఉపసంహరించు కున్నారని అదిలాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం రిటర్నిం గ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని రిటర్నింగ్ కార్యా లయం లో అభ్యర్థుల సమక్షం లో నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సోమవారం ముగి సింది. మొదట ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి 23 మంది అభ్యర్థు లు తమ నామినేషన్ల ను సమర్పించారు. అయితే అదికారులు వాటిని పరిశీలించి 10 మంది అభ్యర్థుల నామినేష న్ లు తిరస్కరించారు. మిగిలి న13 మంది అభ్యర్థులలో అధికారి తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సా ధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో సింబల్ (గుర్తులు) లను కేటాయించడం జరిగింద న్నారు. నామినేషన్ ను ఉప సంహరించుకున్న వారి లో రాథోడ్ రాజు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉ న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జన రల్ అబ్జర్వర్ రాజేంద్ర విజయ్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్, నామినేషన్లు వేసి న అభ్యర్థులు పాల్గొన్నారు.

# అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో ప్రచారం

నేరడిగొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ):
పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి ఆత్రం సక్కుగెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో, సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల కేంద్రంలో గడప గడపకు ముమ్మర ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించి మళ్లీ బిఆర్ఎస్ కి పట్టం కట్టాలని ఓటర్లకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు రాథోడ్ సురేందర్ ,మదన్ , లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి , అల్పే శేఖర్ , వినేష్,సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అక్కకి పూర్తి మద్దతు

విద్యార్థి యువజన సంఘలా జేఏసీ ఉమ్మడి అదిలాబాద్ జి ల్లా అధ్యక్షుడు మెస్రం భాస్కర్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
అదిలాబాద్ ఉమ్మడి జిల్లా విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకుల సమావేశం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా విద్యార్థి యు వజన సంఘల



జేఏసీ జిల్లా ఉ పాధ్యక్షుడు సలాం వరుణ్ అ ధ్యక్షతవహించారు. ఈ కార్యక్ర మంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు మెస్రం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఏం పీ అభ్యర్థి ఆత్రం సుగుణ తనయుడు ఆత్రం సాయుధ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అదిలాబా ద్ జిల్లా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రజ ఉద్యమాల నాయకురాలు ఆత్రం సుగుణ నిరంతరం ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం పో రాడుతుందని ముఖ్యంగా వి ద్యా ఉద్యోగ ఉపాధి వైద్యం అవకాశాలు కల్పననే అమే ఆలోచనలో ఉన్నారని జేఏసీ నాయకులు కార్యకర్తలు అంద రూ కలసి గ్రామ స్థాయిలో ప్రచా రం కోసం నిరంతరం కృషి చే యాలని, గెలుపు సుగుణ అక్క దే అనీ జేఏసీ అధ్యక్షుడు మెస్రం భాస్కర్ సుగున్నక తనయుడు సాయుధ అన్నారు. ఈ కార్య క్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి గేడం కేశవ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకుడు కొట్నక్ స క్కు, పిడిఎస్, యు జిల్లా కార్యదర్శి మాడవి గణేష్, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్, డిఎచ్ పిఎస్, జి ల్లా అధ్యక్షులు నరేందర్, ఎస్ విఎ నాయకుడు సృజన్, రమే ష్, ప్రవీణ్ కుమార్, తదిత రు లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గాల వారీ గా రాండమైజేషన్ కెటాయింపు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
లోక్ సభ ఎన్నికలకు సంబం ధించి పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ ను సాదారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్,



జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధి కారి రాజర్షి షా ఆధ్వర్యం లో కేటాయించారు. జిల్లా కలెక్టరేట్ ఎన్ ఐ సి సమావేశం మందిరం లో సోమవారం మైక్రో అబ్జర్వ ర్స్ ర్యాండమైజేషన్ నిర్వహించి నట్లు ఎన్నికల అధికారి తెలిపా రు. అదిలాబాద్ పార్లమెంటరీ పరిదిలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారి గా అదిలాబాద్ 14, బోథ్ 30, ఆసిఫాబాద్ 24, సిర్పూర్ 16, నిర్మల్ 30, ఖానా పూర్ 49, ముదోల్ 27 మొత్తం 190 మైక్రో అబ్సర్వర్స్,(యాదృచ్ఛి కరణ) ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అది లాబాద్, నిర్మల్, కొమురం భీ మ్ ఈడిఎం లు, జిల్లా విద్యా శాఖ అధికారులు, కలెక్టరేట్ ఎ న్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులు

నేరడిగొండ ఏప్రిల్29( ప్రజా జ్యోతి ):
అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్ మండలంలోని రోల్ మామడ ప్రభుత్వ పాఠశాలలో నీటి వనరుల మోటర్ పంప్ మరమ్మత్తులు, ఫర్నిచర్ పనులు ను



క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి జరుగుతున్న పనులను నాణ్యతతో కూడినవిగా ఉ ండాలని, పాఠశాలలకు అవసరమైన పనుల రిపోర్టులను తయారు చేయాలని సంబంధిత పాఠశాల కమిటీ సభ్యులకు సూచించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు, పాఠశాలలో జరుగుతున్న పనుల తీరును పరిశీలించిన , అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## పరీక్షల్లో తప్పితే జీవితం ఆగిపోదు

**గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్**

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)



విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే నిరాశ చెందవద్దని, పరీక్షల్లో తప్పితే జీవితం ఆగిపోదని, మళ్ళీ రాసి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సోమవారం ముధోల్ మండల గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు డా. చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. పదవ తరగతి పరీక్షలు విడుదల కానున్న నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతిలో ఎవరైనా విద్యార్థి ఫెయిల్ అయితే అధైర్య పడకుండా వార్షిక పరీక్షలకు సప్లిమెంటరీ రూపంలో మరో అవకాశం ఉంటుందని అన్నారు. ప్రాణానికి తప్పప్రతి విషయంలో మరో అవకాశం వస్తూనే ఉంటుందని, ఒత్తిడికి లోనుకాకుండా మానసికంగా ఇబ్బంది పడకుండా అవేశపూరిత నిర్ణయాలు తీసుకోకూడదని పరిష్కార మార్గాలు ఎంచుకోవాలని అన్నారు. తమకు ఎలాంటి సూచనలు కావాలన్న ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 14416 ఏర్పాటు చేసిందని అన్నారు. కుటుంబ సభ్యులకు చెప్పేందుకు సమస్య ఉంటే నేరుగా చరవాణి ద్వారా సంబంధిత సంఖ్యను సంప్రదించి సలహా తీసుకోవచ్చని దింతో మీ ఒత్తిడి నుంచి బయట పడేందుకు తప్పనిసరిగా అవకాశం ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా ఎవరు తమ పిల్లల్ని మార్కులు తక్కువగా వచ్చాయని నిరాశ పర్చకుండా ధైర్యం చెప్పాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

దేవరకద్ర, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అడ్డాకుల మండలంలోని రాచాల, పొన్నకల్, అడ్డాకుల, తిమ్మాయిపల్లి, రామచంద్రాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ పనికి వెళ్లిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు



గ్యారెంటీల గురించి వివరిస్తూ, రానున్న ఎన్నికలలో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశి చంద్ రెడ్డికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల ఎన్నికల ఇన్ ఛార్జ్ బాలనర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి, డిసిసి కార్యదర్శి విజయమోహన్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, నాయకులు దశరత్ రెడ్డి , రాములు, శ్రీనివాస్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , మేఘనాథ్, జాన్, శేఖర్ రెడ్డి, రాములు, వెంకటయ్య గౌడ్, జగదీష్, మోహన్, రామన్న, శేఖర్ రమేష్, అజహర్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 29, (ప్రజా జ్యోతి)
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భూత్పూర్



మండలంలోని వెల్కిచర్ల, షేర్ పల్లి, హాస్నాపూర్ గ్రామాలలో పర్యటించారు. అనంతరం దేవరకద్ర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాసన్న, దేవరకద్ర మండలం అడివి అజిలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య, పలువురు మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికల బరిలో 31 మంది అభ్యర్థులు

### 4 మంది అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహారణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో 4 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం



రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 రోజున 35 మంది అభ్యర్థులలో 4 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 31 మంది పోటీ లో ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, షెవాంగ్ గ్యాచో భూటియా అభ్యర్థుల సమక్షంలో సింబల్ లను కేటాయించడం జరిగిందన్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారు 1. మహ్మద్ ఇంతియాజ్ ఇండిపెండెంట్ అభ్యర్థి 2. మహ్మద్ అబ్దుల్ రహీం ఇండిపెండెంట్ అభ్యర్థి 3. శ్రీకాంత్ పిల్లెల-ఇండిపెండెంట్ 4. కె. జంగయ్య – ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ షెవాంగ్ గ్యాచో భూటియా ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మునగాల హనుమంతు ఆధ్వర్యంలో సోమవారం తిమ్మాయిపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా హరిజన్ మన్యం, ఉపాధ్యక్షులుగా హరిజన్ కొండన్న, ప్రధాన కార్య దర్శిగా హరిజన్ శ్రీకాంత్, కార్యదర్శిగా బాలకృష్ణయ్య, కోశాధికారిగా హరిజన్ చంద్రయ్య, సలహాదారులుగా బాలస్వామి, మన్యం, నాగేష్, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామన్న, మోహన్, వెంకటయ్య, పాల్గొన్నారు.



## కరెంటు బిల్లులు వసూలు చేయకండి

### విద్యుత్ ఏ.ఈ పై ఆగ్రహించిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ
### అడ్డాకుల మండల సభ

దేవరకద్ర, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)
గ్రామాలలో కరెంట్ బిల్లులు వసూలు చేయవద్దని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చెప్పిన కూడా అధికారులు ఎందుకు బిల్లులు వసూలు చేస్తున్నారని విద్యుత్ ఏ.ఈ పై అడ్డాకుల ఎంపిపి నాగార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన అడ్డాకుల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ ఎంపిపి రాధిక మాట్లాడుతూ గ్రామాలలో కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వాన్ని బదనాం చేసే పనులు ఎందుకు చేస్తున్నారని ఏ. ఈ ని ప్రశ్నించారు. గత నెల నుండి వసూలు చేసిన కరెంట్ బిల్లులను తిరిగి ప్రజలకు అప్పగించాలని ఎంపిపి ఆదేశించారు. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, అధికారులకు ఫోన్ చేస్తే ఎత్తడం లేదని పంచాయతీ కార్యదర్శులు సభ దృష్టికి తెచ్చారు. గ్రామాలలో సర్పంచుల పదవీకాలం అయిపోవడంతో అధికారుల పాలన కొనసాగుతుందని, మంచినీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ తెలిపారు. ఎండలు ఎక్కువగా కావడంతో ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ పాకెట్లను అందజేయాలని, నీటి తొట్లలో



పశువులకు పంచాయతీ కార్యదర్శులు నీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమైనది : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 29 :
పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర అతి కీలకమైనదని,తమ విధులను ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని,ఎన్నికలు ప్రశాంతంగా,సజావుగా జరిగేందుకు



సమర్థవంతంగా పూర్తి బాధ్యతతో నిర్వహించాలని,ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారుల బాధ్యతలు చాలా కీలకమని,నిబద్ధతతో సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు. సెక్టోరల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఈవీఎం,వి వి ప్యాట్లు,హ్యాండ్ బుక్,పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన,హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు.ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ,సిబ్బంది తరలింపు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ



కృషి చేయాలని తెలిపారు.ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండరాదని,ఏమైనా తప్పులు జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.పోలింగ్ పూర్తి అయ్యే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల మాక్ పోల్, ఈవీఎం, వివి ఫ్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కంట్రోల్ యూనిట్లు,బ్యాలట్ యూనిట్లు,వి వి ప్యాట్లపై మాక్ పోల్ నిర్వహించే విదానాన్ని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నర్సింగరావు,ఆర్డిఓ రామచందర్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతల నమోదు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్య శాఖ అధికారిణి డా.శశికళ

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 29 :
జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా సురక్షితంగా ఉండే విధంగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ పలు ఆరోగ్య సూచనలు,సలహాలను అందజేస్తున్నట్లు జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ శశికళ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు ఎక్కువగా నమోదవుతున్నందు వల్ల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ప్రతి వ్యక్తి,ప్రతిరోజు దాహం కాకున్నా,ఎక్కువగా నీరు తాగాలని తెలిపారు.ఒక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ పౌడర్ ని ఒక లీటర్ నీటిలో కలిపి అవసరమైనంత వరకు తాగాలని, అదేవిధంగా దాహం అయినచో కొబ్బరి నీళ్లు, నిమ్మరసం,మజ్జిగ లేదా లస్సి, ఫ్రూట్ జ్యూస్ తాగాలని తెలిపారు.బయటికి ప్రయాణం చేసినచో,తప్పనిసరిగా వాటర్ బాటిల్ని వెంట తీసుకెళ్లాలని, కాలానుగు



ణంగా అందుబాటులో ఉండే పండ్లు,కూరగాయలు తినాలన్నారు. ముఖ్యంగా వాటర్ మిలన్,మస్క్ మిలన్,ఆరెంజ్,ద్రాక్ష, పైనాపిల్,దోసకాయ మొదలగునవి ఎక్కువ మోతాదులో వినియోగించాలన్నారు. అవసరమైన పనులు ఉంటేనే బయటికి వెళ్లాలి,అదేవిధంగా సాధ్యమైనంత వరకు ఉదయం కానీ,సాయంత్రం కానీ బయటికి వెళ్లాలని,ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు వెళ్ళరాదని తెలిపారు.బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ పెట్టుకొని లేదా టవల్ తో తలపాగా ధరించి వెళ్లాలి లేదా గొడుగు వెంట తీసుకెళ్లాలన్నారు.బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు లేదా బూట్లు ధరించి వెళ్లాలని తెలిపారు.ఏ వ్యక్తికైనా వడదెబ్బ లక్షణాలు ఉన్నచో సాధ్యమైనంత తొందరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వెళ్లి చికిత్స చేసుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు ఇంటి వద్దనే సురక్షితంగా ఉండాలని ఆమె కోరారు.

## పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి

### -ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్ అమోఘ్ జీవన్ గాంకర్

వనపర్తి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ):
వనపర్తి నియోజకవర్గంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని పోలీస్ అబ్జర్వర్ అమోఘ్ జీవన్ గాంకర్ అన్నారు.సోమవారంమధ్యాహ్నం వనపర్తి టౌన్ నందు సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్లను, చెక్ పోస్టు లను సందర్శించిన ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు నిర్భయంగా వచ్చి తన ఓటు తనకు నచ్చిన వ్యక్తికీ ఓటు వేసుకునే విధంగా కృషి చేయాలని, ప్రతి ఒక్క పోలింగ్ బూత్ దగ్గర ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,పోలింగ్ బూత్ కు 100 మీటర్ల అవతలని వాహనాలను ఆపే విధంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని,వికలాంగులను లైన్లో కాకుండా నేరుగా బూతులోకి వెళ్లే విధంగా చూడాలని చెప్పారు.నవంబర్ 11 తారీకు ఐదు గంటల తరువాత ఎలాంటి పార్టీలకు చెందినవారు ప్రచారం చేయరాదని,అలాగే తనిఖీలు కూడా ముమ్మరం చేయాలని,పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.కేంద్ర ఎన్నికల నియంత్రణలో పోలీస్ యంత్రాగం క్రమశిక్షణతో పనిచేయాలని,సుహృద్భావ వాతావరణంలో నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ. రక్షిత కె మూర్తిని



ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ.రక్షిత కె మూర్తి మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనలు అమలు చేస్తూ జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు.వనపర్తి జిల్లాకు వచ్చిన పోలీస్ అబ్జర్వర్ వెంట వనపర్తి డిఎస్పి.వెంకటేశ్వరరావు,వనపర్తి సిఐ శ్రీ నాగభూషణం, టౌన్ ఎస్సై. జయన్న పాల్గొన్నారు.

## కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తూ నిరుపేదలను నిర్లక్ష్యం చేసే బిజెపిని ఓడిద్దాం

### అభివృద్ధిని గాలికి వదిలి అక్షింతల పై దృష్టి సారించిన బీజేపీ.
### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అధిక మెజారిటీతో గెలిపిద్దాం
### సిపిఎం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):
దేశంలో,రాష్ట్రంలో,నియోజకవర్గస్థాయిలోను అభివృద్ధి పనులను గాలికి వదిలేసిన బిజెపి పార్టీ నేడు అక్షింతలు, రాముడు అంటూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని.. బిజెపి మాటలు నమ్మవద్దని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య





ఫంక్షన్ హాలులో నిర్వహించిన సిపిఎం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం రాష్ట్రస్థాయి నియోజకవర్గస్థాయిలోనూ కార్పొరేట్ వ్యవస్థను పటిష్టపరుస్తూ నిరుపేదల నడ్డి విరుస్తోందని ఆయన విమర్శించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నిరుపేదల అకౌంట్ లలో డబ్బులు జమ చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఎన్నో హామీలు ప్రకటించిన నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆయన అన్నారు.నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా పార్లమెంటులోనూ తెలంగాణ రాష్ట్ర నుంచి ఎంపీ అభ్యర్థిగా మల్లు రవి ఉంటే ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ఎంపీ కూడా మనమే ఉండటం వల్ల గ్రామస్థాయి లోను నిరాటంకంగా కొనసాగుతుందని ఆయన అన్నారు.మరో 13రోజుల్లో ఎంపీ ఎన్నికలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ 13 రోజులు కష్టపడి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంఎల్ఏ మేఘా రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి.జబ్బార్, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్,సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెలించాలి:వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్

### పని ప్రదేశాల్లో టెంట్లు,మంచినీళ్లు ఏర్పాటుచేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్29:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘంజిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు.మద్దూర్ మండలంలో 18 గ్రామాలలో పనిప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామిని నిర్వీర్యం చేసే కుట్ర లో భాగంగా కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ వస్తుంది.



ఫలితంగా ఉపాధి పనులకు 8నుండి 10వారాలు గడిచిన కూలిడబ్బులు రావడం లేదు చట్టంలో పదిహేను రోజుల్లో డబ్బులు చెల్లించాలని ఉన్న ఎక్కడా అమలు కావడం లేదు. కొలతల పేరుతో 100/-నుండి 150/-రూలకు మించి కూలీపడడం లేదు. వేసవికాలం కావడంతో ఎండల తీవ్రతకు కులీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది.పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు,త్రాగడానికి మంచి నీరు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలీలకు గతంలో పదిసంవత్సరాల క్రితం పనిముట్లు ఇచ్చారు మళ్లీ ఇంతవరకు ఇవ్వలేదు.గతమూడు సంవత్సరాలుగా గడ్డపార మొనలకు డబ్బులు ఇవ్వడం లేదు ,మంచినీళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు . కావున తమరు ఈ క్రింది ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఉపాధికూలి కొలతలకు (పొడవు/వెడల్పు 10ఫీట్ లు లోతు 1ఫీట్ )కు 300/-నుండి 600/-రూలకు పెంచాలి.సంవత్సరంలో 200రోజులు పనులు కల్పించాలి. పెండింగ్ లో ఉన్న కూలిడబ్బులు ఇవ్వాలి. పనిప్రదేశాల్లో టెంట్లు, గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ల ద్వారా మంచినీరు ఏర్పాటు చేయాలి.పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కిట్లు ఉంచాలి.ఉపాధికూలీలకు పనిముట్లు ఇవ్వాలి. గడ్డపారమొనలకు వారానికి 500 /-రూలు ఇవ్వాలి.ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2లక్షల 50వేల కోట్లు నిధుల కేటాయింపులకు కేంద్రం పై ఒత్తిడి తేవాలి.ఉపాధిహామీచట్టాన్ని పటిష్ఠవంతంగా అమలు చేయాలి,ఉపాదిహామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ను ఎంపీడీఓ శ్రీ జయరాములుకు ఇవ్వడం జరిగింది.ఇట్టి ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మద్దూర్ మండల కార్యదర్షి భీంపూర్ హన్మంతు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు హన్మంతు, విజయ్ బాబు, కేశవులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుద్దాం : అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్29(ప్రజా జ్యోతి):
లైన్ డిపార్ట్మెంట్ లు అన్ని సమన్వయంతో పని చేస్తూ వనపర్తి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుదామని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సూచించారు.సోమవారం మధ్యాహ్నం ఐ .డి. ఒ.సి. లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యాలయాల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పై



ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ విస్తీర్ణాధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.ఆబ్కారీ, పోలీస్ శాఖ వారు గట్టి నిఘా పెట్టాలని,మెడికల్ షాపులో నిషేధిత మందుల అమ్మకం జరగకుండా వైద్య శాఖ పర్యవేక్షణ చేయాలని సూచించారు.అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీఓ పద్మావతి,వైద్య అధికారి జయచంద్ర మోహన్, విద్యా శాఖ తరఫున విజయలక్ష్మి,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా పెండ్లి లావణ్య రెడ్డి

**రఘునాథపల్లి, ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పెండ్లి లావణ్య రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా నియమిస్తూ సోమవారం టీపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సింగపూర్ ఇందిరా నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన లావణ్య రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జడ్పీటీసీ జగదీష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత శిక్షణ తరగతులతో మేలు

**రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్**



**సంగెం, ఏప్రిల్ 29,(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా 10వ తరగతి 2024.2025 విద్య సంవత్సరానికి మార్గం సంస్థ అధ్యక్షులు బొజ్జ సురేష్, కార్యదర్శి సింగారపు బాబు అధ్యక్షతన విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మధు తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఉచిత వేసవి తరగతులతో ఎంతో మేలు జరుగుతుందని, ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు శిక్షణ తరగతులు దోహదం చేస్తాయన్నారు. ఉచిత విద్యకు ఇది చక్కని అవకాశం. పేద విద్యార్థుల విద్యాసంకల్పానికి మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ తోడుగా ఉంటుంది అన్నారు. ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న మార్గం సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ జన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి, ఉపాధ్యాయులు సిలువేరు శ్రీనివాసులు, కరుణ శ్రీ, కిషన్ కుమార్, చిర్ర రాజ్ కుమార్, మొగిలి, చిర్ర ప్రశాంత్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలో జమ్మికుంట జనగర్జన సభను విజయవంతం చేద్దాం...

**- కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించే చలో జమ్మికుంట జన గర్జన సభలో ఎల్కతుర్తి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభ విజయవంతంలో భాగస్వామ్యలము కావాలని కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగా సభకు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి జనజాతర సభకు అన్ని ఏర్పాటును పూర్తి



**రేగొండ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే జన జాతర భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయ్యే సభకు ముఖ్యమంత్రితో పాటు అతిధులుగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ సీతక్క దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏఐసీసీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి ఇతర అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు పాల్గొనున్నారు.

# దుకాణదారులు వస్త్ర సంచులను ప్రోత్సహించాలి



మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

**తొర్రూరు , ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ).** ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించారు వారికి సుమారుగా 500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై ఒకటో తారీకు 2022 నుండి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తులపై కేంద్రం నిషేధించిన విషయం తెలిసిందే భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు గ్లాసులు ప్లేట్లు, ఇయర్ బర్డ్స్, వాడిన నిలువచేసిన దిగుమతి చేసుకున్న, పంపిణీ చేసిన వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధిస్తామన్నారు. వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయని అన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది వీధి వ్యాపారులకు జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజం గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్ర తి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. 2019 మున్సిపల్ చట్ట ప్రకారం ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణాలపై ఇకనుంచి ముంబారంగా తనిఖీలు చేపడతామని మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాము

**- ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి**



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కొరకై ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించమని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి అన్నారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దేశంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాదిగలను అణిచివేస్తూ మాదిగల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎస్సీ వర్గీకరణ చేస్తామని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాటకు లోబడి బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్ మాదిగ, మేకల రవీందర్ మాదిగ, అంబాల సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ కళాకారుడు వరికిల్ల సదానందం మాదిగ, వరికిల్ల కిషోర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుండే భగవద్గీతను చదివి జీవితంలో ఆచరణకు సిద్ధపడాలి



ఇందు జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్

**బచ్చన్నపేట/జనగామ, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** ప్రతి మనిషి చిన్నతనం నుండే భగవద్గీతను చదివి జీవితంలో ఆచరణకు సిద్ధపడాలని ఇందు జ్ఞాన వేదిక జనగామ కమిటీ, ప్రభోద సేవా సమితి సభ్యులు కొన్నె ఉపేందర్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో వాణి విద్యాలయం, రామకృష్ణ విద్యాలయంలోని విద్యార్థులకు త్రైత సిద్ధాంత భవద్గీత సిద్ధాంత కర్త ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భవద్గీత, త్రైత శకం 46 తెలుగు క్యాలెండర్ లను వితరణ చేశారు. ఈ సందర్భంగా కొన్నె ఉపేందర్ మాట్లాడుతూ ఇతరుల పట్ల ద్వేషము, కోపము, అసూయ, కలిగి నిరంతరం మోసాలు పాల్పడుతూ ఉన్నటువంటి నేటి కాలంలో భగవద్గీత చాలా అవసరమని దాని వల్ల విద్యార్థులు స్థితప్రజ్ఞత నేర్చుకుంటారని భావోద్వేగాలను అదుపు చేసుకుంటూ సమాజంలో ధర్మంతో జీవించగలుగుతారని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక ఆవశ్యకతను గురించి తెలియజేశారు . ఆధ్యాత్మిక గ్రంథాలను, తెలుగు క్యాలెండర్ లను వాణి హై స్కల్ యాజమాన్యం సుమలత, రామకృష్ణ హై స్కూల్ యాజమాన్యం ఊర్మిళ, ఎస్ ఐ సతీష్, కానిస్టేబుల్ రాజు, ఎండి.పాషా, తహశీల్దార్ విశాలాక్షి, ఎంపిడిఓ రఘురామకృష్ణ, సూపరిండెంట్ శ్రీనాథ్, ఎ.రాజు, ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, గుర్రపు బాలరాజు, షబ్బీర్, నరేందర్ , జర్నలిస్ట్ చింతల మధు కృష్ణ లకు అందజేశారు, ఈ కార్యక్రమం లో జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, దేవరకొండ మల్లేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రానికి కరువు



గండ్ర దంపతులు,

**శాయంపేట ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రానికి కరువు వచ్చిందని గండ్ర దంపతులు కొనియాడారు. సోమవారం మండలంలోని పత్తిపాక, మైలారం, పెద్ద కోడేపాక, హుస్సేన్ పల్లి, కాట్రపల్లి, రాజు పల్లి గ్రామాలలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు బి ఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఉపాధి కూలీలతో గండ్ర దంపతులు ముచ్చటించారు. గ్యారెంటీ లేని గారడి మాటలతో మాయ చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 100 రోజులు పూర్తి అయ్యే లోపు 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు గుర్తు చేశారు.10 ఏళ్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి రైతులకు, వృద్ధులకు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామాలలో వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, 24 గంటల విద్యుత్తు వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా, ప్రజల పక్షాన నిలబడి ప్రజల కొరకు ప్రాణమిచ్చే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారా ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పత్తిపాక మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, నాయకులు రామ్ శెట్టి లక్ష్మిరెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు బహుమతుల ప్రధానం**



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** కేపీఎల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 22న కొడకండ్ల మండల కేంద్రంలో ప్రారంభమైన ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. మొదటి బహుమతి రఘునాథపల్లి టీం, రెండవ బహుమతి కొడకండ్ల టీం, మూడవ బహుమతి పాలకుర్తి టీం గెలుపొందారు. మొదటి బహుమతి స్పాన్సర్ కీసర సునీల్ రెడ్డి 25016 రూపాయల నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి స్పాన్సర్ నెమరుగొమ్ముల వెంగళరావు 15016 రూపాయాల నగదుతో పాటు షీల్డ్, తృతీయ బహుమతి కుందూరు అమరేందర్ రెడ్డి తల్లి కుందూరు పూలదేవి జ్ఞాపకార్థం 5016 రూపాయల నగదుతో పాటు షీల్డ్, మేనేజ్మెంట్ గ్రౌండ్ స్టాఫ్ కు 10016 రూపాయాల విలువ గల టీ షర్టులు స్పాన్సర్ గిరగాని క్రాంతి గౌడ్ లు టోర్నమెంట్ మేనేజ్మెంట్ కి అందించారు. బహుమతులను ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెమరుగొమ్ముల వెంగళరావు, గిరగాని క్రాంతి గౌడ్, దూలం సతీష్ గౌడ్ ల చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. అనంతరం వెంగళరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత, పిల్లలు ఏదో క్రీడలలో పాల్గొనాలని క్రీడలలో గెలుపోటాలు సహజమని, భవిష్యత్తులో మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా నిలబడి సమస్యలను ఎదుర్కొంటారని తెలిపారు. ప్రస్తుతం యువత మొబైల్ ఇంటర్నెట్ కి అంకితం అవుతున్నారని దానివలన మనలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్రీడలలో పాల్గొనడం వలన మనిషి ఆరోగ్యవంతంగా భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం కలిగి ఉంటారని తెలిపారు. క్రికెట్ కమిటీ కోఆర్డినేటర్ సుధగాని మహేష్, దూలం సతీష్ గౌడ్ లు మాట్లాడుతూ కొడకండలో క్రీడా మైదానం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పుడున్న ప్రభుత్వమైన కొడకండ్లలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. వెంగళరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి క్రీడా మైదానం ఏర్పాటు అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దేశగాని నాగరాజు గౌడ్, భూక్య వీర్య నాయక్, గుంటుక శ్రీకాంత్, మార్గం రవీందర్, బోయిని రమేష్, పల్లె అనిల్, మధురం మనోహర్, రాజు, బానోతు నరసింహ నాయక్, కోటగిరి కుమార్, గిరగాని కార్తీక్ గౌడ్, వంశీ, క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన జాతర సభను విజయవంతం చేయాలి

* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు
* మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 29,ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా రేగొండ న నేడు నిర్వహించే రేవంత్ రెడ్డి జన జాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు తక్కళ్లపెల్లి రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ పిలుపునిచ్చారు. సోమవారం వారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు మే నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించేందుకు రేగొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున మొగుళ్లపల్లి మండలం నుండి భారీ ఎత్తున ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు శ్రమించాలని పిలుపునిచ్చారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన ఇనుముల నారాయణ - పద్మల కుమారుడు ప్రేమ్, రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కోడెం శంకర్ కుమార్తె సుప్రియలు గత కొంతకాలంగా ప్రేమించుకుని ఇటీవల చిల్పూర్ గుట్ట బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రేమ వివాహం చేసుకున్నారు. కాగా వారు సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,రిటైర్డ్ ఎస్పీ కేఆర్ నాగరాజును కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు నూతన దంపతులను ఆశీర్వదించి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఎలాంటి సమస్య ఉన్న తనను కలవడానికి సంకోచించవద్దని సూచించారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఎన్నిక

* అధ్యక్షులుగా గూడూరు రఘుపతి రెడ్డి



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి:** మండలంలోని మొట్లపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజున శ్రీ అభయాం జనేయ స్వామి భక్తులందరూ కూడా గుడి ప్రాంగణంలో ఆల యం యొక్క అభివృద్ధి కోసం పాటుపడే విధంగా ఉండాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని నూతన కమిటీ అధ్యక్షునిగా గూడూరు రఘుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్యామల మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆళ్ల జయపాల్ రెడ్డి ,కోశాధికారిగా బ జ్జూర్ చంద్రమౌళి, ముఖ్య సలహాదారులుగా మునిగంటి మల్లా రెడ్డి, శ్రీపెల్లి శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా గూడూరు మహిపాల్ రెడ్డి, ఉల్లాల లక్ష్మీనారాయణ ,తోకల సుభాష్, చిలుకూరి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షు లు గూడూరి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు మీ యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలయ అభివృద్ధిని గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో భజన భక్తులు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**టేకుమట్ల ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి న్యూస్** బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య,మండల నాయకులు బండ రఘోతం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన 30 మంది బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు వార్డ్ మెంబర్ కొమరాజు కుమార్, ర్యాకల మహేందర్, తోగర్ రాజయ్య, అంబాల ముగయ్య, మందల జనార్ధన్ రెడ్డి, రవి,రాజయ్య,ఎండి అబ్దుల్,ఎండి రహీం, కొప్పుల సంతోష్, కొప్పుల వేణు, గడ్డం శ్రీనివాస్, మల్లయ్య,మొండయ్య, సదయ్య, తిరుపతి, సంపత్,రవి,సారయ్య, భాస్కర్,సద య్య,రాజేందర్,సాయి కృష్ణ,అనిల్, రాయమల్లు, శీను, రాజు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలకు కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినాము రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో బొమ్మ ప్రకాష్, అలివేలి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హమాలి వర్కర్స్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):
మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 1న 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం శక్తి హమాలి మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూ కాశిష్ట విధానాలతో కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్ ద్వారా కార్మిక హక్కులను కాలరాశిందని, దేశంలో మత విద్యాసాలను రెచ్చగొడుతూ కార్మికులను విభజిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షుడు గుండె బాల నరసయ్య, నమిలే జహంగీర్, గుండె రమేష్, నమిలే భాస్కర్, మద్దూరు బాలరాజు, పైసా నర్సింలు, తేరాల చింటూ, జయంతి తదితరులు ఉన్నారు.

## మే డే ఘనంగా నిర్వహించాలి

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):
మే డే ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు



పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాం లో పల్లె శీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 138 మే డే ఘనంగా నిర్వహించాలని వాడవాడల జెండాలు ఎగర వెయ్యాలని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగించాలని, ఇండియా ప్రభుత్వం కార్మిక చట్టాలను, కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మే డే గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు పల్లె వెంకటయ్య, కొరుటూరు శ్రీను, ఉప్పలయ్య, చంద్రయ్య, బీరయ్య, వెంకటేష్, జహంగీర్, సంపత్, ముక్క విజయ, బర్మా ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## మేడే విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):
138వ మే డే ను పురస్కరించుకుని మండలంలోని గ్రామ గ్రామాన మే డే




ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 1 మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులు, కర్షకులు, శ్రమజీవులు మేడే ఘనంగా నిర్వహించాలని గ్రామ గ్రామాన జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతు ప్రవీణ్, కొండ బోయిన రవి, తెడ్డు ఆంజనేయులు, జె కృష్ణయ్య, మాటూరి జానమ్మ తదితరులు ఉన్నారు.

## గొప్ప జల ఉద్యమకారుడు విద్యా సాగర్ రావు

### నివాళులర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి)
తెలంగాణ జల వనరుల నిపుణులు, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ సాగునీటి రంగ మాజీ సలహాదారు, రచయిత ఆర్. విద్యాసాగర్ రావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...తెలంగాణకు టీఎంసీల్లో సాగునీటి తీరును వివరిస్తూ, సమైక్య వాదుల జలదోపిడీపై జీవితాంతం పోరాడిన గొప్ప జల ఉద్యమకారుడు విద్యాసాగర్‌రావు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెంట నడిచి కృష్ణ గోదావరి జిల్లాలను తెలంగాణకు ఏ విధంగా ఉపయోగించుకోవాలనే విషయాన్ని శాస్త్రీయంగా తెలియ చెప్పిన మహనీయుడు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యాసాగర్ రావు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమల రవికుమార్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, తూము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం

### ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
### గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల సమావేశంలో తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)
బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను ప్రజలకు చేరవేస్తామని ఇచ్చి హామీలను నేడు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి బీఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లి ప్రజలకు వివరించాలని ఆ పార్టీ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. వచ్చే నెల 13వ తారీఖున జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరుతు సోమవారం మండల పరిధిలోని సూర్య తండా, వెలుగుపల్లి, కేశవాపురం, కాశితండ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ... వచ్చే నెల మూడవ తేదీన తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ షో కార్యక్రమానికి ప్రతి గ్రామము నుండి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులంతా ప్రజల్లో ఉండి క్యామ మల్లేష్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యాకు నాయక్, మోహన్ లాల్, వెలుగుపల్లి ఎంపిటిసి మట్టిపల్లి కవిత కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, తూము వెంకన్న, గుడిపాటి వీరయ్య, వెంకట నర్సు, యాకూబ్, శ్రీరంగం, వీరు నాయక్, గోపి, సైదులు, మీరా సాబ్ తదితరులు పాల్గొన్నారు.


# నల్లగొండ జిల్లాలో ఎండలు.. నిప్పుల కొలిమిలా!!!

- -రాష్ట్రంలో తీవ్ర రూపం దాల్చిన ఎండలు
- -ఉదయం నుంచే ఉక్కపోత షురూ!
- -మధ్యాహ్నానికి అగ్ని గుండంలా మండుతున్న తెలంగాణ
- -చాలాప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైచిలుకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- - అత్యధికంగా నల్గొండ జిల్లా నిడమనూరులో45.5, మాడుగులపల్లిలో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత
- -వడగాల్పులతో అల్లాడుతున్న పిల్లలు, వృద్ధులు

నిడమనూరు,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అమాతంగా పెరిగిపోయాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండవేడితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి భగభగలతో పిల్లలు, వృద్ధులేఅల్లాడుతున్నారు.. తెలంగాణలో కొద్ది రోజులుగా మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 43డిగ్రీలు దాటిపోతున్నాయి. గత పది రోజులుగా సూర్యుడు సుర్రుమని మండుతుండటంతో ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు భీతిల్లుతున్నారు.. ఎండ ధాటికి ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు.

-పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయ్..!

రాబోయే పది రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చ రికలు జారీ చేసింది. ఏప్రిల్ రెండోవారంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించినా.. కొన్ని మండలాల్లో మినహా జిల్లాపై వర్ష ప్రభావం పెద్దగా చూపలేదు. గాలులు వీయడంతో వాతావరణం కొంత చల్లగా మారినప్పటికీ.. నాలుగు , ఐదు రోజుల నుంచి ఎండలు మండుతున్నాయి. ఉదయం 07 దాటితే ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. సాయంత్రం 5.30 తర్వాతే బయటికి వస్తున్నారు. ఏప్రిల్ నెలల్లో సగటు ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. 2003లో జిల్లా చరిత్రలో అత్యధికంగా 47.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా, గతేడాది మే రెండోవారంలో అత్యధికంగా 45.9 డిగ్రీలుగా నమోదు కాగా ఈఏడాది ఏప్రిల్ 15-29తేదిలో 44.9-45.5డిగ్రీలు నమోదైంది. ఈ లెక్కన మే నెలలో ఉష్ణోగ్రతలు 46 దాటే అవకాశం కనిపిస్తోందని అధికారులు భావిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీలు



నమోదు. సోమవారం నిడమనూరు మండలంలో 45.5గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం,మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట,నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంటూ అరెంజ్ అలెర్ట్ ను జారీ చేశారు. మరోపక్క హైదరాబాద్ నగరంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే 4 నుంచి 6 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండతీవ్రత ఎక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ లో గత నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయిలో 45 డిగ్రీలు దాటుతున్నాయని పేర్కొంది.

## కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### -గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం

నాంపల్లి,ఏప్రిల్,29(ప్రజాజ్యోతి):
మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని, మరోసారి



రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంలోని స్థానిక నక్క సునంద ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, నాంపల్లి మండల ఇన్చార్జ్ ఉదయ్ కుమార్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,మండలం నుంచి భారీ మెజారిటీని అందించాలని గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశామని గుర్తు చేశారు. పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు తెలిపారు. భువనగిరి డివిజన్ చామల కిరణ్ కుమార్ రెడ్డితోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఎలుగోటీ వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి, గజ్జల శివారెడ్డి,కుంభం కృష్ణారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి రాజు ,మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, ఎం.డి గఫార్, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, స్థానిక పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు రాజు, యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ యూనియన్ బ్యాంకు ఏటీఎంలో చోరీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి)
కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఏటీఎం చోరీ కలకలం శనివారం రాత్రి చోటుచేసుకుంది. . రూరల్ పోలీసులు, బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారాం ఆదివారం సెలవు కావడంతో ఏటీఎంలో 10 లక్షలు నగదు పెట్టి అధికారులు వెళ్లిపోయారు. కాగా వినియోగదారులు వివిధ అవసరాల నిమిత్తం 1,82,000 రూపాయల నగదును డ్రా చేశారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఓ ఘరానా దొంగ ఏటీఎంలోకి చొరబడ్డాడు.
గ్యాస్ కట్టర్ తో కట్ చేసి డబ్బులు బయటికి తీసే క్రమంలో, షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎనిమిది లక్షల 12 వేల రూపాయలు ఖాళీ బూడిద అయిపోయాయి. కట్టర్ వినియోగించే క్రమంలోనే ఈ షార్ట్ సర్క్యూట్ ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. దొంగ ఏటీఎంలోకి ముందుగా ప్రవేశించిన సమయంలో అక్కడ ఉన్నటువంటి సీసీ కెమెరాలపై గ్యాస్ కట్టర్ తో స్ప్రే చేయడంతో విజువల్స్ కనపడకుండా పోయాయి. ఏటీఎం ఓపెన్ చేసే క్రమంలో డేంజర్ సైరన్ సైతం కట్టర్ తో కట్ చేయడంతో డేంజర్ సౌండ్ కూడా బయటికి రాకుండా దొంగ జాగ్రత్త పడ్డాడు. బ్యాంక్ అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని
పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. భారీ మొత్తంలో నగదు కాలిపోవడంతో మిగతా ఏటీఎంలో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు

## ఆలేరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ఆలేరు, మార్చి 29, (ప్రజాజ్యోతి):
పార్లమెంటు ఎన్నికలలో భాగంగా భువనగిరి ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ



ఎజాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారికి అనుకొని ఉన్న వ్యాపార, వాణిజ్య సముదాయాల యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకులు, కార్యకర్తలు 182వ పోలింగ్ బూత్ పరిధిలో ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి మహేష్, కాసుల భాస్కర్, బరిగే శ్రీనివాస్, ముక్క వికాస్, పవన్ తదితరులున్నారు.

## అన్నదానం మహాదానం..

### మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు

కోదాడ టౌన్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):
మాలదారులకు అన్నదానం మహాదానమని కోదాడ మున్సిపల్ వైస్



చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణ పరిధి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మాలధారులకు దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నదాతలు రంజిత్, సీతారామ్మ,సూర్య ప్రకాష్ శోభారాణి దంపతులు జనార్ధన చారి నవ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణ, మల్లెల అనంత చారివెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్, కృష్ణ. మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## దివ్యంగుల కేంద్రంలో పెళ్లిరోజు వేడుకలు,అన్నదానం

కోదాడ టౌన్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి)
కోదాడ. పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల మానసిక దివ్యాంగుల



కేంద్రంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్ర పురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని - వెంకటరెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి రోజు వేడుకలను దివ్యాంగులు అనాధ చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని వారన్నారు. దివ్యాంగులు, అనాధలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు . ఈ సందర్భంగా 5000 రూపాయల నగదును నిర్వాహకులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో అలుగుపల్లి మాధవరెడ్డి నిర్వాహకులు ఉన్నారు.

## బూర గెలుపు నల్లేరు మీద నడక

### -బీజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి

నాంపల్లి,ఏప్రిల్,29(ప్రజాజ్యోతి):
మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఉపాధి హామీ పని వద్ద భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏరెడ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలో మళ్ళీ బీజేపి ప్రభుత్వం వస్తుందని మోడీ గెలుపు మీద ప్రజల అభివృద్ధికి దోహదంతో పాటు వారు ఉజ్వలమైన భవిష్యత్తుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేదలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని,అవినీతి కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దని ప్రజల ఆశీర్వాదంతో దేశంలో మళ్ళీ ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధానమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పని వల్ల పేదలకు ఉపాధి లభిస్తుంది అన్నారు. బూర నర్సయ్య గౌడ్ కి మద్దతుగా మహిళలు, యువకులు , మేధావులు, విద్యావంతులు, వృద్దులు బీసీ బిడ్డకు ఓటు వేసి గెలిపించాలని ధీమాగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా,చిరుమామిళ్ల గిరిబాబు,దుదిమెట్ల సత్యం, ప్రధానకార్యదర్శి మంటిపల్లి శ్రీశైలం,చల్లమల కాంతారెడ్డి, యువమోర్చ అధ్యక్షులు నాంపల్లి సతీష్,కూరాకుల శంకర్, పోలేని ప్రశాంత్, కమిశెట్టి శ్రీనివాస్, లింగస్వామి, చిర్ర కృష్ణ, సాయిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్
# రుద్రూర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**రుద్రూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సంయుక్త, ఫుడ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిభిరంలో 246 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా అందరికీ బిపి, షుగర్ టెస్టులతో పాటు అవసరమైన వారికి ఈసీజీ టెస్ట్ లు, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ఫుడ్ సైన్స్ కాలేజ్ వారి ఎన్ ఎస్ ఎస్ ఏడు రోజుల క్యాంప్ లో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిభ హాస్పటల్ నిజామాబాద్ డాక్టర్ జ్యోష్ణ, లైఫ్ కేర్ హాస్పిటల్ బోధన్ డాక్టర్ ఇర్ఫాన్ అలి, మరియు లైన్స్ కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ తహసీన్ వారిచే ఉచితంగా చికిత్సలను నిర్వహించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ వారిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో 21 మంది విద్యార్థులు, ఫుడ్ సైన్స్ కాలేజ్ సిబ్బంది రక్తదానాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రుద్రూర్ డాక్టర్ కల్పన అసోసియేట్ డీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జె సాయి ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సంరీన్ అసిస్టెంట్ ప్రొఫెసర్, వారి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్యాంసుందర్ పహాడే, సభ్యులు లయన్ తుక్కి మహేందర్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తంతోనే మార్పు సాధ్యం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29 :** రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి జరగాలంటే, హస్తం తోనే మార్పు సాధ్యమవుతుందని ఉపాధి హామీ బోధన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మెగావత్ సరియదాస్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట తండా, కిషన్ తండా, దండిగుట్ట తాండ లో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జీవనోపాధి కల్పించడానికి మాహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసివేయాలని ఆలోచిస్తుందని, పేద ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని తెలిపారు. 60 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నో పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ ని భారతదేశ శ్రేయస్సు కోసం ఏర్పాటు చేస్తే, బీజేపీ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు అప్పచెప్పుతుందని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తుందని అన్నారు.పని దినాలను పెంచుతుందని, కూలీల వేతనాన్ని రోజుకి 400 రూపాయలు చెల్లిస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజలందరూ కూడా కులమత రాజకీయాలకు అతీతంగా ధర్మ మార్గంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బోర్గం, నీలాలో ఎన్నికల
# ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29 :** రాబోయే ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అరవింద్ ను గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించినట్లు జెడ్పిటిసి మేక విజయ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని బోర్గాం నీలా గ్రామాలలోని ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే, రాష్ట్రంతో పాటు దేశాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీది అని ప్రజలకు వివరించారు. కూలీల, రైతుల, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోతున్నారని అభివృద్ధి చేసే వారిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, వైస్ ఎంపీపీ యోగేష్, బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి
### - అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 29.** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో, గోర్గల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ అయి కేంద్రాలలో ఏర్పాట్లు, మౌలిక వసతుల పట్ల ఆరా తీయగా కేంద్రాల నిర్వహణ బాగున్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడగాలులు వీస్తున్నందున రైతులకు నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎఫ్.ఏ. క్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగం చేయాలని, ధాన్యం తూకం వేసిన వెంటనే నిర్ధారించిన మిల్లులకు తరలించాలని, అక్కడ మిల్లర్లు కూడా వెంటనే ధాన్యం అన్ లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపే విధంగా మానిటరింగ్ చేయాలని అన్నారు. గొనె సంచుల కొరత రాకుండా చూసుకోవాలని, వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి 48 గంటలలోగా డబ్బులను రైతులఖాతాలో జమచేసేలా చూడాలన్నారు. కాగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్ , డిప్యూటి తహసీల్దార్లు బిక్నూర్ మండలం జంగంపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

# పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 29.** సోమవారం భిక్నూర్ మండలం కాచపూర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

# ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం
### - రక్త దాతలు ముందుకు రావాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):-** ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ముందుకు వచ్చి రక్తదానం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. వైద్య ఆరోగ్య , పశు సంవర్ధక, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆద్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి ప్రజలు మానవతా హృదయులని , ఏ సమయంలోనైనా రక్తదానానికి ముందుకురావడం ముదావహమని అన్నారు. కుల,మత తారతమ్యాలు లేకుండా ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైనా ప్రతి మూడు మా లకొకసారి రక్తదానం చేయవచ్చని, సమాజ శ్రేయస్సు కోరి నిస్వార్థంగా ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల బలహీనులు కారని, గుండె జబ్బులు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులు కూడా దరిచేరవని ఆరోగ్య సంస్థ తెలిపిందని కలెక్టర్ అన్నారు. ఆపద సమయంలో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వాలి... ఇప్పించుటకు ప్రోత్సహించాలని చెప్పారు. తల సేమియా తో బాధపడుతున్న, డెంగ్యూ వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతున్న వ్యక్తులకు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం ఎక్కించవలసి ఉంటుందని, జిల్లాలో రక్తం నిల్వలు ఉంటే వారి ప్రాణాలను కాపాడుకోగలుగుతున్నామని అందుకే జిల్లాలో విస్తృతంగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని స్లపందన బాగున్నది అన్నారు. ఉద్యోగులు కూడా షెడ్యూల్ ప్రకారం ప్రతి నెలా రక్తదానం చేయుటకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ శిబిరంలో 56 మంది పశు సంవర్ధక శాఖా సిబ్బంది, గోపాల మిత్రులు, 25 మంది వైద్ సిబ్బంది, 12 మంది రైతులు రక్త దానం చేశారు. కాగా వివిధ ఆరోగ్య కారణాల రీత్యా 16 మంది నుండి రక్తం సేకరించలేదని అన్నారు. రక్తదానం చేసిన వారిని ప్రశంసిస్తూ పండ్లు,బిస్కట్లు,బట్టర్ మిల్క్ వంటివి అందించారు. కామారెడ్డి, బాన్సువాడ వైద్య సాంకేతిక సిబ్బంది దాతల నుండి రక్తం సేకరించారు. వారికి డెమో వేణుగోపాల్ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా పశు సంవర్ధక అధికారి సింహ రావు, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, కార్యదర్శులు రఘు కుమార్, నర్సింహం, డా. సంజయ్, డా. శ్రీనివాస్, డా. దేవేందర్, డా. శ్రేష, పోచయ్య, కిషోర్, ప్రోగ్రామ్ అధికారి రాధికా, డిపిఎం సుధాకర్, గోపాల మిత్రులు కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలు



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు కృష్ణాజివాడి గ్రామానికి చెందిన తోడcగల స్వామి ,ఆయన భార్య శైలజ ను బైక్ పై ఎక్కించుకొని పింఛన్ తీసుకోవడానికి గుడి వద్దకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు .స్వామి బైకును ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలపాలైనట్లు వారు తెలిపారు .చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన సురేష్ కామారెడ్డి నుంచి కృష్ణాజివాడి వైపుకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో స్వామి, స్వామి భార్య శైలజ, సురేష్ కు గాయాలైనట్లు వారి వివరించారు వెంటనే స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# ఏ శక్తులు కూడా భారత రాజ్యాంగాన్ని మార్చలేవు
### - జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
### - శక్తినగర్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** ప్రపంచ మేదావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఏ శక్తులు మార్చలేవని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రజలు తిప్పి కొడతారని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. సోమవారం జుక్కల్ మండలంలోని శక్తినగర్(డోన్‌గావ్)లో నూతనంగా ఏర్పాటు చేసిన డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహన్ని స్థానిక నేతలు, ప్రజలతో కల్సి ఆవిష్కరించారు. అంతకంటే ముందు అంబేద్కర్, గౌతమబుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అందరికి సమాన హక్కులతో పాటు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తమకున్న రిజర్వేషన్‌తో జుక్కల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచామన్నారు. భరాస ప్రభుత్వం ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని అసెంబ్లీ సమీపంలో ఏర్పాటు చేసి తమ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కొన్ని పార్టీలు అంబేద్కర్ పేరు చెప్పుకుంటూనే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు పన్నుతుందని, అలాంటి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ప్రతీ ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో ముందుకు సాగుతూ ఆయన ఆశయాల సిద్ది కొరకు కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, శివకుమార్‌గౌడ్, విఠలపటేల్, వాగ్రె రమేష్, గజిరె రాజు, కౌలే రమేష్‌తో పాటు అంబేద్కర్ యువజనసంఘానికి చెందిన బలరాం, శివాజీ, ఆకాష్, శివ, సచిన్‌తో పాటు వందలాదిగా గ్రామప్రజలు పాల్గొన్నారు. భీంసేనా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండేతో పాటు అథితులను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవరంగుల జెండాను ఆవిష్కరించారు.

# బీజేపీ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ విస్తృత ప్రచారం



**రాజంపేట ప్రజా జ్యోతి ఏప్రిల్ 29:-** కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి నాయకత్వంలో నాయకులు మాదిగ పల్లెలోకి వెళ్లి జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ ఈ సందర్భంగా సత్తిగారి లక్ష్మి మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిజెపి ద్వారానే సాధ్యమై తుందని అందుకు నిదర్శనం మొన్నటికి మొన్న హైదరాబాదులో జరిగిన విశ్వరూప మహా సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధా నమంత్రి హోదాలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిన దన్నారు. అందుకుగాను ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి అధిక మెజార్టీతో జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అధిక మెజార్టీతో గెలిపించి వర్గీకరణను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, గంగమని, బాలరాజ్, యోగేశ్వరి, వినోద, నరసవ్వ, రమ్య, మహేష్, అంజాత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన
# బీఆర్ఎస్ మాజీ సర్పంచ్



**మాక్లూర్ మండలం కొత్తపలి** మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుబ్బారావు ఆదివారం ఎంపీ అభ్యర్థి నివాసంలో 30 మందితో బీజేపి లో చేరడం జరిగింది.బీజేపి ఎంపీ అభ్యర్థి అరవింద్,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి అరవింద్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీజేపీ లో చేరినట్లు మాజీ సర్పంచ్ సుబ్బారావు తెలిపారు.మాజీ సర్పంచ్ సుబ్బారావు వెంట బీజేపీలో చేరిన వారిలో శ్రీకాంత్,రవి,శ్రీనివాస్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపి అధ్యక్షుడు దినేష్ కులచారి,బీజేపి మాక్లూర్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడుకి సన్మానము



**(ప్రజాజ్యోతి, నందిపేట్)** బిజెపి ఎస్సీ మోర్చా నందిపేట్ మండల అధ్యక్షునిగా నియామకమైన గంగాధర్ ను నందిపేట్ బిజెపి నాయకులు సోమవారం శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సాయశక్తుల నెరవేర్చి పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాయి రెడ్డి ఎంపిటిసి రాజు ఆంధ్ర నగర్ మాజీ సర్పంచ్ రవి, సీనియర్ నాయకులు రమేష్, నర్సాగౌడ్ తదితరులు వున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ):-** తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపినందుకు గాను ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన మెదక్ కు చెందిన ఫకీర్ రహీం కు జైలు శిక్ష పడినట్లు ఎస్సై తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆయనను పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టుకు పంపించగా న్యాయమూర్తి ప్రతాప్ ఆయనకు మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం తాగినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మహా అన్నదాన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో శ్రీ రాముల వారి ఓడిబియ్యం వండి అన్నదానం చేయడం జరిగినది. ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామస్తులంతా శ్రీరాములవారి కళ్యాణం, నవరాత్రుల పూజలు జరిపి ఈరోజు అన్నదాన కార్యక్రమం చేయడమైనది. శ్రీ రాములవారి కరుణాకటాక్షాలతో గ్రామమంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో వెలసిల్లాలని భక్తులంతా కోరుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భక్త బృందం యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు అందరు కలిసి నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో భక్తులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో
# చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీకి చెందిన వెంకంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి తన అనుచరులతో సోమవారం బిఆర్ఎస్ పార్టీని విడి ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికీ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్యానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, రానున్న పార్లమెంట్ ఎన్నికలో పార్టీ గెలుపుకై కృషి చేస్తానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,విక్రాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీహెచ్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు



**జహీరాబాద్ , ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో గల ఎస్ బీ హెచ్ కాలనీలో బీజేపీ ప్రచారంలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చ టీమ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ హయాం లోనే మహిళల అభివృద్ధి మరియు రక్షణ ఉంది అని వారు గడప గడపకి తిరిగి మహిళ లను చైతన్య పరుస్తూ ప్రచారం చేయడం జరిగింది అని జ్యోతి పండాల్ తెలిపారు. అలాగే మహిళల్ని చాలా గౌరవించే బీబీ పాటిల్ నే మళ్ళీ మూడవసారి కూడా అధిక మెజారిటీ తో గెలిపించాలని మహిళలు ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనితా పాటిల్, పార్లమెంట్ కమిటీ మెంబర్ సతీష్ రాచూరి, మాజీ కౌన్సిలర్ మంజుల కౌలాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ బండి సుధాకర్‌కు ఉత్తమ అవార్డు

* యునైటెడ్ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో సన్మానం



**జహీరాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్స్ కు అను నిత్యం ఐసీటీసీ సిబ్బంది లాబ్ టెక్నీషియన్ బండి సుధాకర్, కౌన్సిలర్ దండయ్య, అందు బాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించినందుకు ఐసీటీసీ లాబ్ కి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంవస్థ 5 స్టార్ అవార్డు ఇవ్వటం జరిగింది. అందుకు గాను యునైటెడ్ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో సోమవారం ల్యాబ్ టెక్నీషియన్ బండి సుధాకర్ కి సన్మానం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంది ఉత్తమ సేవలు అందించడం ద్వారానే అవార్డ్ రావడం సంతోష కరమని, భవిష్యత్ లోను మంచి ప్రతిభను కనబర్చాలని, సేవలు ఇలాగే కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ ఎండీ గౌస్ పాషా, యూనియన్ జనరల్ సెక్రెటరీ ఏలిష, వైస్ ప్రెసిడెంట్ పవన్, నాయకులు కృష్ణ, వసీం, గోపాల్, సుమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతికి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి :** చిన్నకోడూరు మండలం రామంచ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్శరాములు సోమవారం ఉదయం గుండె పోటు తో మృతి చెందగా ఆయన మృతి కి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం వ్యక్తం చేసారు.ఆయన అకాల మరణం బాధా కరమని, పార్టీ కి తీరని లోటన్నారు గ్రామం లో పార్టీ బలోపేతం లో, గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్యం లో ఆయన అందించిన సేవలను కొనియాడారు.వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు

## బిజెపి గెలుపు ఖాయం



**చిన్నకోడూర్, ఏప్రిల్29 (ప్రజాజ్యోతి):** కేంద్రంలో బిజెపి గెలుపు ఖాయమని శక్తి కేంద్ర ఇన్చార్జి భూమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతసాగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. బిజెపి కార్యకర్తలు రఘునందన్ రావు గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు హరీష్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రావణ్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రధాని మోడీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలి

* ఎంపిటిసి దేశెట్టి పాటిల్

**జహీరాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** మెదక్ జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో భాగమైన అల్లదుర్గం మండలంలో నేడు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ తరపున ప్రచారం నిమిత్తం భారీ బహిరంగ సభలో పాల్గొంటున్నందున జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గలకు చెందిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ విజయం కోసం కృషి చేయాలని, ఎంపీ బిబి పాటిల్ రెండు సార్లు ఎంపీగా విజయం సాధించి నియోజకవర్గల అభివృద్ధి కోసం కొన్ని వెయ్యిల కోట్ల నిధులతో జాతీయ రహదారుల నిర్మాణం, మరమ్మతులు, కేంద్రీయ విద్యాలయం, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎంపీకి సాధ్యం కాని రీతిలో పిఎం రిలీఫ్ ఫండ్ లను నిరుపేద లబ్ధిదారులకు ఇప్పించడంతో పాటు కరోన మహమ్మారి కాలంలో ఎన్నోసేవ కార్యక్రమలు చెట్టినందున మరోసారి జహీరాబాద్ ఎంపీగా బిబి పాటిల్ విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా బీజేపీ నాయకులు, గుంజేటి ఎంపిటిసి దేశెట్టి పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# వరి వేద సాగు క్షేత్ర ప్రదర్శన

* డా.ఆర్. ఉమా రెడ్డి, ఏ ఓ నాగేందర్ రెడ్డి




**మర్కూక్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి )** మర్కుక్ గ్రామంలో ఎర్రవల్లి గ్రామంలో వెదసాగు ద్వారా వరి సాగు చేసి మంచి దిగుబడులు సాధించిన రైతుల పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ప్రస్తుతం కూలీల కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. రోజురోజుకూ పెట్టుబడులు పెరిగి చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారు. వీటి అధిగమించేందుకు కొందరు రైతులు భిన్నంగా ఆలోచించి వరిసాగులో వెదజల్లే పద్ధతి వైపు మొగ్గుచూపుతున్నారు. కూలీల కొరత అధిగమించడంతో పాటు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించుకుంటున్నారు. ఈ పద్ధతిపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు అని ఉప సంచాలకులు డా.ఆర్. ఉమా రెడ్డి గారు తెలియజేశారు.
రైతులు ఈ పద్ధతిలో మరింత దిగివవడం సాధించాలంటే ఎరువుల యాజమాన్యం మరియు నీటి యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. యాసంగిలో వరికి బదులుగా అపరాలు నూనె గింజ పంటలను మరియు కూరగాయలను సాగు చేసుకోవాలని సూచించారు.
జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ గస్తు మాట్లాడుతూ మార్కుక్ దాదాపు 605 ఏకరాలలో వెద జల్లే పద్ధతి ద్వారా సాగు చేసారు అని తెలిజేశారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయి. నారుమడి పద్ధతిలో ఎకరాకు 25-30 కేజీల విత్తనం అవసరం ఉంటుంది. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుంది. నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుంది. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుంది. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుంది. కూలీల ఖర్చు అసలే ఉండదు. ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు మాట్లాడుతూ విత్తనం వేసుకోవచ్చు. రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చు. దీంతో ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుంది. అని తెలియజేసారు. ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్ మరియు డా. పల్లవి మాట్లాడుతూ కలుపు యాజమాన్యంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విత్తిన 3 రోజుల లోపు మరియు 20 రోజుల లోపు కలుపు మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దాదాపు 200 ఎకరాలకు ఉచితంగా విత్తనాలను మరియు కలుపు మందులను అందించినందుకు రైతుల తరపున మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి గారు నూజివీడు సీడ్స్ ప్రతినిధి నరసింహారెడ్డి మరియు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక గుంట విస్తీర్ణంలో నిర్వహించిన పంట కోత ప్రయోగం మంచి ఫలితాలను ఇచ్చింది. NP-9153 పుష్కల్ రకం, డిసెంబర్ 27, 2023న విత్తబడి, 124 రోజుల తర్వాత పండించి, ఎకరాకు 34.2 క్వింటాళ్ల వరకు దిగుబడిని అందించింది అని తెలియజేశారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ భాను శ్రీ, రైతులు , నూజివీడు కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి , రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## మోడీ సభకు భారీగా తరలిరండి

* దేశం కోసం, ధర్మం కోసం మోడీ సందేశం
* తెలంగాణలో మెజారిటీ స్థానాల్లో గెలుస్తాం
* అప్ కీ బార్ చార్ సౌ పార్ లో జహీరాబాద్
* భాజాపా గెలుపు కోసం కృషి చేస్తున్న కార్యకర్తలు
* మోడీ పాల్గొనే విశాల్ జనసభ ఏర్పాట్లను పర్యవేక్షించిన బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్



**జహీరాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** అందోల్/ అల్లాదుర్గ్ ఏప్రిల్ 30న అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ లో జరిగే విశాల్ జనసభకు భారీ ఎత్తున తరలి రావాలని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ పిలుపునిచ్చారు. సోమవారం అల్లాదుర్గ్ లో మోడీ పాల్గొనే విశాల్ జనసభ ఏర్పాట్లను బిబి పాటిల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం, ధర్మం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు ప్రధాన మంత్రి మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని తెలిపారు.అల్లాదుర్గ్ కు మోడీ రావటం పట్ల జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ప్రధాని ఉపన్యాసం వినాలని వారు ఎదురు చూస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ సభ నుంచి మోడీ దేశం కోసం, ధర్మం కోసం మంచి సందేశంను ఇవ్వ నున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే ప్రభుత్వం బిజెపి దే నని, అప్ కీ బార్ చార్ సౌ పార్ లో జహీరాబాద్ కూడా భాగస్వామ్యం అవుతేనే పనులు పూర్తి చేసుకోగలమని వెల్లడించారు. అభివృద్ధి అంటేనే బిజెపి అని, ప్రజలు బిజెపి కి ఓటు వేయాలని నిర్ణయించు కున్నట్లు చెప్పారు. తెలంగాణలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంటా మని ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ లో బాజాపా గెలుపు కోసం ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో పని చేస్తున్నారు అని, లక్ష పై మెజారిటీతో గెలుస్తానని తెలిపారు.

## వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం



**జగదేవపూర్, ఏప్రిల్28(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపిగా బిఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ వట్టిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే వెంకట్రామిరెడ్డి గెలుపుకు శ్రీరామ రక్ష అని వివరించారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధిలో నంబర్ వన్ గా నిలిపారని పేర్కొన్నారు. రింగురోడ్లు, హాస్పిటల్ సదుపాయాలు, ఎడ్యుకేషన్ హబ్, సమీకృత భవనాలు ఇలా కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు తప్ప అభివృద్ధి లేదని, రైతులు పంటలు ఎండి తెల్లముఖాలు వేసుకుని ఉన్నారని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొలాలను సందర్శించిన పాపన లేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడు తుందని, బిఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ప్రజా సేవకుడు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి నేతలు ఎన్ని నాటకాలు ఆడిన వెంకట్రామిరెడ్డి గెలుపును అడ్డుకోలేరని అన్నారు. గెలుపు పక్క అని ఇక మిగిలింది మెజారిటీ అని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికులా పనిచేయాలని కోరారు.

## తెలంగాణకు కేసిఆరే శ్రీరామ రక్ష



**జగదేవపూర్, ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలం అంతాయిగూడ, తిగుల్ నర్సాపూర్ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అందరం కృషి చేయాలన్నారు. నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటేనే ప్రజలకు ఒక నమ్మకం భరోసా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారని ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారన్నారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మాట తప్పారని, కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి కార్యకర్తలుగా మనం అందరం ప్రచారం చేయాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర అసమర్థ పాలన వలన రైతులను గాలికి వదిలేసారని వడ్లు కొంటలేరని అన్నారు. ఎన్నికల ముందు రైతులకు 500 బోనస్ ఇస్తా అని మాట తప్పడాని అన్నారు. ఇప్పుడు ఇవ్వనోడు తర్వాత ఇస్తాడా లేదా అని ప్రజలు ఆలోచించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపిటీసిలు కవిత, కావ్యదర్గయ్య, మాజీ సర్పంచ్ లు సత్యం, యాదవరెడ్డి, రవి, కో ఆప్షన్ సభ్యులు ఏక్బాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగరాజు, కనకయ్య, మహేష్, స్వామి, కనకరెడ్డి, ఐలయ్య, సాయికుమార్, నవీన్, మధు, ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం అందుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేశారు ఈ సందర్భంగా చికిత్స వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## "వరంగల్ సమూహ" రచయితలపై జరిగిన దాడి అప్రజాస్వామికం

* మంజీరా రచయితల సంఘం

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో ఆదివారం జరిగిన సమూహ రచయితల సంఘం సదస్సులోకి కొందరు దుండగులు చొరబడి అక్కడ సదస్సులో పాల్గొన్న కొందరు రచయతల పై చేసిన దాడిని మంజీరా రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. అని ఈ దాడి అప్రజాస్వామికమని.. భావ ప్రకటనా స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా భావిస్తున్నట్టు మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కె. రంగాచారి, మరసం పూర్వ అధ్యక్షుడు, కవి కె. అంజయ్య, మరసం ఉపాధ్యక్షుడు నందిని భగవాన్ రెడ్డి లు పేర్కొన్నారు.సమాజం లో లౌకిక విలువలు పెంపొందించాలనే లక్ష్యం తో వివిధ రచయితల సంఘాల వేదిక "సమూహ" నిర్వహించిన సదస్సులోకి దుండగులు చొరబడి రచయితలు పసునూరి రవీందర్, నరేష్ సూఫీ, భూపతి వెంకటేశ్వర్లు, మేరీ మార్గరేట్ తో పాటు మరికొందరు రచయితలపై దాడి చేయడం హేయమైన చర్య గా అభివర్ణించారు. సమాజం లో భిన్నమైన ఆలోచనలు, అభిప్రాయాలు కలిగి ఉండడం సహజమైన విషయం.. ఏ అంశాలపై అయినా అభ్యంతరాలు ఉంటే వాటిపై ప్రజాస్వామిక పద్ధతిలో చర్చించవచ్చు.వాటిని వ్యతిరేకించనూ వచ్చు చర్చించడానికి కవులు, రచయితలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. అలా చేయకుండా సభలోకి చొరబడి ప్రజాస్వామ్య పద్దతిలో జరుగుతున్న సభను అడ్డుకొని రచయితలపై దాడి చేయడం ఉన్మాద చర్య. ఈ దాడి చేసిన వ్యక్తుల పై.. దాడి వెనక ఉన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నామని మరసం ప్రతినిధులు పేర్కొన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.

## కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సిద్దిపేట పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారంలో మోహన్ రెడ్డి పాల్గొన్నారు.మెదక్ లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఉద్దెర మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రైతులకు బోనస్ ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖం చాటేసిందని మండిపడ్డారు.మహిళలకు ఇస్తామన్న రూ.2500 పెన్షన్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారన్నారు.ప్రచారంలో ప్రజల నుంచి బిజెపికి మంచి స్పందన వస్తుందన్నారు.మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి మధ్యే పోటీ అన్నారు.రఘునందన్ రావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ప్రబారి ఎర్రం మహేష్, కోడూరి నరేష్,ఉపేందర్ రావు,నీలం దినేష్,గుండ్ల జనార్ధన్,బైరి శంకర్,బాసంగారి వెంకట్,గోనె మార్కండేయులు,తొడుపునూరివెంకటేశం, దేవేందర్, సత్యనారాయణ, యాదన్ రావు, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్, ఉమా సురేషన్ రెడ్డి, బొమ్మగోని పద్మ లింగం గౌడ్, వినోద తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం మహా దానం

**గజ్వేల్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)** నేత్రదానం మహా దానం అని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞపూర్ లో ఆర్యవైశ్య నాయకుడు గుడాల నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యుల సమ్మతితో మృతుని నేత్రాలు గజ్వేల్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్స్ కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహా దానం అని మృతి చెందిన అనంతరం నేత్రాలు దానం చేయడం వల్ల అందత్వంతో బాధపడే వారికి ఆసర అయిన వారు

అవుతారని సోమవారం మృతుడు గుడాల నారాయణ నేత్రా లు దానం చేయడం అభిందనేయం అని మృ తుడు గుడాల నారాయణ కుటుంబ సభ్యులు పలువురికి ఆదర్శం అని నేత్రదానం కోసం లయన్స్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుడాల వెంకటేష్,కిరణ్,చంద్రశేఖర్,నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట బీరప్ప ఉత్సవాల్లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాలొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు ఈ సందర్బగా ఆయన మాట్లాడుతు బిరప్ప దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో. సకాలంలో వర్షాలు కురవాలని ఆయన వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి. లతా నరేందర్ రెడ్డి. మిడిదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు. మండల పార్టీ అధ్యక్షుడు స్వామి. టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరేపాక తిరుపతి ముదిరాజ్. మాజీ సర్పంచ్ పాగాల కొండల రెడ్డి. బుర్ర నరసింహులు. పోచయ్య. నాయకులు గంట రవీందర్. నర్సవ్వ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ తెలంగాణ జన సమితి

● టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



**జమ్మికుంట, ఏప్రిల్28( ప్రజా జ్యోతి):** తెలంగాణ జన సమితి పార్టీ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టి.జె.ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాం మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి డబ్బులే కేంద్రంగా జరుగుతున్న నేటి రాజకీయాల్లో తెలంగాణ జన సమితి మాత్రం ప్రజలతో మమేకమై, ప్రజల సమస్యలను నిరంతరం రాజకీయ ఎజెండా మీద నిలపగలిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద అవిశ్రాంత పోరాటం చేసి భూనిర్వాసితుల పక్షాన పోరాడి వారికి ధైర్యంగా జన సమితి నిలబడిందన్నారు.ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యల మీద స్పందించి, వాటిని రాజకీయ ఎజెండా మీద నిలపడంలో జన సమితి ప్రధాన పాత్ర వహించిందని వివరించారు.ప్రత్యేకంగా నిరుద్యోగ సమస్య మీద లోతుగా అధ్యయనం చేసి అనేక సదస్సులు నిర్వహించి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఎజెండా మీద నిలిపిందని,తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడగల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని, రాబోయే రోజుల్లో పైసల రాజకీయాలను అధిగమించాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని, టి.జె.ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, రాష్ట్ర నాయకులు రతన్ రావ్, యువజన సమితి రాష్ట్ర నాయకులు మోరె గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్, నెలవేని రమేష్, జకీర్, సయీద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగట్టు గ్రామంలో బీజేపీ జిల్లా అధికార ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం





**శంకరపట్నం, ప్రజజ్యోతి:**మండల పరిధిలో కొత్తగట్టు మొలంగూర్ పలు గ్రామాలలో బిజెపి కార్యకర్తలు 84 85 86 88 బూత్ అధ్యక్షులు కోరెం ఆదిరెడ్డి పైడి పల్లి సదానందం నల్ల జపాల్ రెడ్డి రామగిరి సంపత్ ఆధ్వర్యం లో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ నీ కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ గెలిపించుటకు భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కొత్త గట్టు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ ఎంపిగా బండి సంజయ్ చేసిన అభివృద్ధి మరియు స్వచ్ఛంద కార్యక్రమాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శక్తీ కేంద్ర ఇంఛార్జి సుధా గోని శ్రీనివాస్ గౌడ్ జిల్లా కిసాన్ మో ర్చ కార్య వర్గ సభ్యులు ఉమెంట్ల ఇంద్రా సేన రెడ్డి సాగి రామ్ బద్రరావు ఎల్కాపల్లి %దీజీవీ% మండల. ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డీ ఓబీసీ మో ర్చా మండల ఉపాధ్యక్షులు మడ్డి సంతోష్ నల్ల భాస్కర్ రెడ్డి మాజీ వార్డ్ సభ్యులు గోళ్లపల్లి శ్రీనివాస చారి నల్ల రజిరెడ్డి బోడ అనీల్ మోరె సమ్మయ్య అంబల సరేశ్ ఎల్కపల్లి బిక్షపతి మల్కనూరు సాయి మునిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు

– నిబంధనలకు విరుద్దంగా బెల్ట్ షాపులకు మందు విక్రయించరాదు


– వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి

**వేములవాడ, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ నిర్వహించే వారికి మందు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ ల పై దాడులు నిర్వహించి, 55 కేసులల్లో 31,2,374 రూపాయల విలువ గల 584 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 68 కేసులల్లో 255500 రూపాయలు విలువ గల 417 లీటర్ల మద్యం సీజ్ చేసి, ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

– ఎన్నికల బరిలో 28 మంది అభ్యర్థులు – స్వతంత్ర అభ్యర్థులే అధికం

– ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ



FORM - 6
[See Rule 9(2)]
NOTICE FOR WITHDRAWAL OF CANDIDATURES
Election to the House of People from the 03-Karimnagar Parliamentary Constituency.

| Name of the Validly Nominated Candidate | Address of Validly Nominated Candidate | Remarks |
|---|---|---|
| 1 | 2 | 3 |
| ARELLY SUMALATHA | H.NO. 1-86 VILLAGE SARVAPUR MANDAL MALLIAL DISTRICT JAGTIAL | The contesting candidate has submitted Form-5 Notice of Withdrawal of Candidature |
| GUJJULA SRINIVAS REDDY | H.NO. 2-10-462/1 TEACHER'S COLONY PHASE-1, WADDEPALLY HANUMAKONDA DISTRICT PIN CODE - 506 001 | The contesting candidate has submitted Form-5 Notice of Withdrawal of Candidature |
| ZEESHAN MOHAMMAD | H.NO. 6-6-848/1 SHIVAJI NAGAR KARIMNAGAR - 505001 TELANGANA STATE | The contesting candidate has submitted Form-5 Notice of Withdrawal of Candidature |
| PACHIMATLA RAVINDER | H.NO. 15-75/1 SUBHASHNAGAR HUSNABAD VILLAGE HUSNABAD MANDAL SIDDIPET DISTRICT - PIN 505467 | The contesting candidate has submitted Form-5 Notice of Withdrawal of Candidature |
| PIDISHETTI RAJU | H.NO. 1-4 VENKATESHWARLAPALLY VILLAGE (P.V. NARASIMHARAO COLONY) KOHEDA MANDAL SIDDIPET DISTRICT - 505473 | The contesting candidate has submitted Form-5 Notice of Withdrawal of Candidature |

Place: KARIMNAGAR
Date: 29.04.2024

RETURNING OFFICER
03-Karimnagar Parliamentary Constituency &
District Collector, Karimnagar.

**కరీంనగర్, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ముగిసింది. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జీషన్, పచ్చిమట్ల రవీందర్, పిడిశెట్టి రాజు, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి ఆరెల్లి సుమలత తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించు కున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ సాగిందని తెలిపారు. మొత్తం 53 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారని చెప్పారు. ఇందులో శుక్రవారం జరిపిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో 20 మంది అభ్యర్థుల వివరాలు, పత్రాలు సరిగా లేకపోవడంతో నామినేషన్లను తిరస్కరించామని పేర్కొన్నారు. 33 మంది అభ్యర్థుల్లో సోమవారం ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారని తెలిపారు. దీంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వృద్ధ దంపతులకు చేయూత అందిద్దాం

– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కొండాపూర్ గ్రామానికి చెందిన ఘపూర్ షా, ఖాసీమ్ బీ అనే ముస్లిం వృద్ధ దంపతులకు చేయూత అందించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ పిలుపినిచ్చారు. వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి వేములవాడలో యాచకవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆర్ఆర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు గల సందులో చిన్న రేకుల షెడ్డులో కిరాయికి ఉంటున్నారని, వీరికి ఉండడానికి ఇల్లు లేదని, వృద్ధాప్య



పెన్షన్ కూడా రావడం లేదని తెలిపారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఆది శ్రీనివాస్ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపరన్నారు. గత మూడు నాలుగు రోజుల నుంచి దాతల సహకారంతో అందించినటువంటి ఆహారాన్ని వృద్ద దంపతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇక నుండి ప్రతీరోజు వారికి ఆహారం అందజేయడం జరుగుతుందని, మన పరిసరాల్లో ఎవరైనా అనాధ వృద్ధులు ఉంటే ట్రస్టుకు సమాచారం అందిస్తే, వారికి కూడా ప్రతీరోజు అన్నం అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.

## నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి

– కరీంనగర్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్

– శాతవాహన యూనివర్సిటీలో మొహబ్బత్‌కి దుకాణ్ కార్యక్రమం



**కరీంనగర్, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఆవరణలో సోమవారం యూనివర్సిటీ ఇంచార్జి పృథ్వీతో కలిసి మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను యూనివర్సిటీ విధ్యార్దులకు తెలియజేసి, వారితో రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా మునిగంటి అనిల్ విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని, కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీలకే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగిత రేటు తారస్థాయికి చేరుతుందని పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత మరియు చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోడీ దేశానికి చేసిందేమీ లేదని కేవలం ప్రజల మధ్య మతాల చిచ్చుపెట్టి యువతను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసిగొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం లో లాగా ఐఐటీలు ఐఐఎం లు ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత మరియు నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూనివర్సిటీ అధ్యక్షులు యూసుఫ్, అజయ్, హరీష్, వంశీ, వరుణ్, విక్రమ్, మనోజ్, రంజిత్, తదితర యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

- మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది
- అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ బండి సంజయ్
- నేను కేకే మహేందర్ రెడ్డి ఇద్దరం టీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశాం
- ఇద్దరినీ కేసీఆర్ కుటుంబం నయవంచనకు గురి చేసింది
- పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు
- గంభీరావుపేట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం





**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రనని తెలిపారు. నేను కేకే మహేందర్ రెడ్డి ఇద్దరం టిఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేశామని, కేకే మహేందర్ రెడ్డిని, నన్ను కెసిఆర్ కుటుంబ సభ్యులు నయవంచనకు గురి చేసిందన్నారు. అవసరం ఉన్నంతవరకు ఉపయోగించుకొని చివరికి ఇద్దరినీ బలి పశువులను చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తవగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి కింద రూ. 2500 మహిళలకు, వర్షాకాలంలో వరి రైతులకు రూ.500 బోనస్, ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీఎస్టీ ని 12 శాతానికి తగ్గించి సామాన్యులకు నిత్యవసరాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఎవరబ్బ సొమ్మని 11 లక్షల కోట్ల ప్రజాధనాన్ని అంబానీ అదానిలకు మోడీ దారదత్తం చేశాడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పైసా దోచుకున్న వారి కడుపులో నుండి బయటికి కక్కిస్తామన్నారు. నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతుల ప్రాణాలను తీసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. 20 కోట్ల ఎంపీ డాట్స్ నిధులను మురగబెట్టే బదులు ఇలాంటి మారు మూల ప్రాంతాలను అభివృద్ధి చేయడం చేతకాని దద్దమ్మ బండి సంజయ్ అని మండిపడ్డారు. జోగులాంబ, భద్రాద్రి, రామప్ప ఆలయాలకు బిజెపి ప్రభుత్వం ఒక్కొక్క గుడి అభివృద్ధికి 100 కోట్లు కేటాయించిందని, ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క టెంపుల్ అభివృద్ధిపైనా దిష్టి పెట్టలేదని, దేవుడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడగడానికి సిగ్గుచేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి పనులు కొనసాగాలంటే మళ్ళీ బీజేపీ ప్రభుత్వం రావాలి

– బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్



**మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతూ మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామం లో ఉపాధి హామీ కూలీలను బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు కలసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ, రహదారుల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, పల్లె పకృతి వనాలు, అన్ని కేంద్ర ప్రభుత్వ నిదులే అని, గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూట హామీలతో అధికారం లోకి వచ్చింది, 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. దేశం కోసం, ధర్మం కోసం బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు.బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలన్నా సమూచిత స్థానం దక్కలన్నా బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. ధనవంతుల, కుటుంబ పాలనలకు చరమగితం పాడి పేద కుటుంబం నుండి వచ్చిన నన్ను పెద్దపల్లి ఎంపిగా గెలిపించాలని కోరారు. బీజేపీ అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు చిదురాళ్ల మధుకర్ రెడ్డి, నరమల్ల కృష్ణ, మండల నాయకులు రేపాక శంకర్, ఎల్కా సదానందం, బొసెల్లి మౌనిక, విష్ణువర్ధన్, తిరుపతి ,సదానందం, కొమురయ్య ,శంకర్, మల్లేశ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావు

● డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ





**జమ్మికుంట,ఏప్రిల్29( ప్రజా జ్యోతి):** రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావని, ఓట్ల కోసం దేవుని అక్షింతలు ఇంటింటికి పంపించారని, వారి మీద వారికి నమ్మకం లేకనే దేవుళ్లను వాడుకుంటున్నారని బీజేపీ పార్టీని ఉద్దేశిస్తూ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం జరగనున్న జన జాతర సభ ప్రాంగణాన్ని, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న హయాంలో రూ.20 వేల కోట్ల రూపాయలను కొట్టేసాడని, తాళిబొట్టు అమ్ముకున్న అనే వ్యక్తి కి ఆలి విలువ ఏం తెలుస్తుందని బీజేపీ నేతలను ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. సీబీఐ, ఈడి, ఐటీ దర్యాప్తు సంస్థలను దగ్గర పెట్టుకుని ఇతర పార్టీల నాయకులను బెదిరింపులకు పాల్పడుతూ ఆటాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్ట్రో బాండ్లను విడుదల చేయటం లేదని, అర్హులు కానీ వ్యక్తులు కూడా ఎన్నికల బాండులను కొన్నారని. దేశంలో దాదాపు 20 కంపెనీలు ఉన్నాయని,బిజెపి అవినీతికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ మాట్లాడే తీరును చూస్తుంటే దయ్యాలు వేదాలు వర్ధించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కి చదువు లేదని, పొద్దున లేస్తే దేవుడి పేరు తప్ప ఏమీ చేయడని పేర్కొన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఒక నియంతను బొంద పెట్టారని, రానున్న ఎన్నికలలో కేంద్రంలో కూడా ఇలాగే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు స్థానికుడని, అసెంబ్లీ స్థానాల పునర్విభజన కంటే ముందు 2004 లో చొప్పదండి నియోజకవర్గం నుండి కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ పోటీలో నిలిచారని, అదే విధంగా 2009 లో కరీంనగర్ నుండి పోటీ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వలసవాది అని, హనుమకొండ నుండి వలస వచ్చాడని, కరీంనగర్ లో పుట్టి పెరిగిన వ్యక్తి వెలిచాల రాజేందర్ రావు అని వివరించారు. విలేకరుల సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, నాయకులు మొలుగూరి సదయ్య, దేశిని కోటి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక తదితరులు ఉన్నారు.

## బీజేపీ దళితులను మోసం చేసింది

– కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు

– మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ




**మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** వర్గీకరణ అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి బిజెపి దళితులను మోసం చేసిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ, మంథని కర్ణ కృష్ణ మాదిగలు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో మాదిగ హక్కుల దండోర నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ చేస్తానని మోసం చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మాదిగలు, మాదిగల ఉపకులాల మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో దళితుల అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ఆయన తాత వెంకటస్వామి దళితుల అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వర్గీకరణ చేస్తామని వారు పేర్కొంటున్నారని, 2014 లోనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి చూపుతామని మోసం చేశారని ఎద్దేవా చేశారు. 400 సీట్లు పార్లమెంట్ ఎన్నికల్లో సాధిస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బిజెపి నాయకులు పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. వంశీకృష్ణ ఎంపీగా గెలిచాక మాదిగల కోసం మాదిగ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి సీటు కేటాయించిన వారికి మద్దతు తెలిపి దళిత హక్కులను సాధించుకుంటామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దళితులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టితో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నేటి నుండి ఇంటింటికి ప్రచారం ప్రారంభం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి, నాయకులు కాసిపేట సాంబయ్య, రోడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రోడ్డ రాజేశ్వరరావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.

## ప్రిసెండింగ్ అధికారులకు ఈవీఎం పై అవగాహన ఉండాలి: కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి: సోమవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం లో ఉన్న ఈవీఎం గోడౌను పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్స్ ను కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో విధులు



నిర్వహించే ప్రిసెండింగ్ అధికారులు, సహాయ ప్రిసెండింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ వంటి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి, శిక్షణ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్లపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదేని సమస్య తలెత్తిన యెడల తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన అవసరం అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించండి: సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ

గుండాల, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి
ప్రపంచ కార్మిక దినోత్సవం138వ మేడే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, అరేం నరేష్ పిలుపునిచ్చారు.
సోమవారం మండల కేంద్రంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)



ముద్రించిన మేడే పోస్టర్ ను ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనేక రకాలైన ప్రభుత్వ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్ పోర్టులు, ఓడరేవులు, రోడ్డు మార్గాలను ప్రైవేట్ కంపెనీలైన ఆదాని,అంబానీ తదితర కుబేరులకు అప్పనంగా కట్టబెట్టిందని, ఈ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ ఆర్ఎస్ఎస్,బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పర్శకరవి, ఈసం కృష్ణన్న,గడ్డం లాలయ్య, పాయం ఎల్లన్న, ఎట్టి గాదెయ్య, కల్తీ నరసన్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసన్న,మెంతిని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వాసికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

పాల్వంచ, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి : పాల్వంచ మండల పరిధి రంగాపురం గ్రామానికి చెందిన బానోత్ రవి నాయక్



కు తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆదివారం హైదరాబాద్ లో తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ వారు త్యాగరాయ గాన సభలో పలు రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్ లను అందజేశారు. ఇందులో భాగంగా గత 25 ఏళ్లుగా సినీ, జానపద గేయాలు పాడుతూ అందరి మన్ననలు పొందుతున్న బానోతు రవి నాయక్ కు తెలుగు సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ చైర్మన్ గౌరీ శంకర్, ప్రముఖ హాస్యనటుడు జబర్దస్త్ అప్పారావు లు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ..డాక్టరేట్ అనేది తన చిన్ననాటి నుండి ఉన్న కళ అని అన్నారు. ఆ కళ నెరవేర్చుకోవడానికి ఎంతగానో కృషి చేశానని, ఈనాడు డాక్టరేట్ ఇలా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## విదేశీ విద్య స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించిను నామ నాగేశ్వరరావు

ఖమ్మం ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి.
ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు చేతుల మీదుగా విదేశీ విద్యకు సంబంధించిన ' మై డ్రీమ్ అబ్రాడ్ ' స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది.



పేద వర్గాలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ఖమ్మం లో ఇందుకు సంబంధించి స్టడీ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులను ఈ సందర్భంగా నామ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ యజమాని పెద్దప్రోలు మధుకుమార్, నామ భవ్యతేజ, సాయిరామ్, రావులపల్లి అవినాష్, సరిపూడి గోపీ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి
సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జిల్లాలోని ఏఆర్ఓలు, ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎఫ్ఎస్టి టీమ్లు, ఎస్ ఎస్ టి






టీంలు, వి ఎస్ టి టీంలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బందితోఎన్నికల ఏర్పాట్లు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్, టాయ్లెట్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య ప్రతి పోలింగ్ కేంద్రం ముందు విధిగా షామియానాలు మరియు త్రాగునీరు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల పరిధిలోని పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హకు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎవరైనా అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఎన్ కోర్ యాప్లో ఎంట్రీ చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజువిధులు నిర్వహించే సిబ్బంది కి త్రాగునీరు, భోజనాల ఏర్పాట్లు అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా మాత్రమే ప్రిసైడింగ్ అధికారి పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను తరలించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముందుగా ఎన్నికల పోలింగ్ కేంద్రాలు నిర్వహించే పాఠశాలల్లో త్రాగునీరు, ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాలను సత్వరమే పూర్తి చేసి నివేదికలను అందించాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవోలు మధు, దామోదర్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మీతోనే ఉంటూ మీ కష్టసుఖాల లో పాలుపంచుకుంటా: నామ

- మీ బిడ్డను ఆశీర్వదించండి - పార్టీలకతీతంగా పని చేశా
- నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు
-ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి.
నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను... మీ వాడిని... ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ...ఈ జిల్లాలోనే రూ 3 లకు రోజు కూలీగా పని





చేసినోడిని... మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు.జిల్లాలో 1986లో మొట్ట మొదటిసారిగా గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కొట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు ఐక్యంగా ఉండండి

క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

కల్లూరు ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని ఎటువంటి భేదాలు లేకుండా నడుచుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.సోమవారం కల్లూరు లో ఎన్ఎస్పి నందు బెతేస్తా ప్రార్థన మందిరం లో ఏఐసిసి మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్,ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు నిర్మల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవ సమస్యల పరిష్కారం కై తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి క్రైస్తవులకు వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఎటువంటి తారతమ్య భేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై ఉండి క్రీస్తు ప్రేమను ప్రకటించాలని ఆయన కోరారు. దైవజనులు టీ నిర్మల్ కుమార్ జన్మదిన%శీ% ను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ క్రైస్తవుల పట్ల ఉన్న పలు విషయాలు ఆయనతో చర్చించి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు వాటిపై సానుకూలంగా స్పందించి తప్పకుండా వాటిని పరిధిలోకి తీసుకొని పరిశీలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దైవ జనులు బిషఫ్



ప్రియనార్డ్, పాస్టర్ రమేష్,ఏఐసిసి మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,మండల ఉపాధ్యక్షులు జాన్ పరంజ్యోతి,సుందర్ రాజు, తల్లాడ మండల అధ్యక్షులు కెనడి రాజు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులు అందజేత

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్సై బి.కృష్ణ కుటుంబానికి చేయూత ఫండ్ 1,00,000/-(లక్ష) రూపాయలు, కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య



కారణాలతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.సైదేశ్వరరావు కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా నగదు 8,00,000/-(08 లక్షలు) రూపాయలు, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీదేవి కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా నగదు 8,00,000/-(08 లక్షలు) రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మరణించిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగా తన అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## బస్సుయాత్రను విజయవంతం చేయండి

**కొత్తగూడెం జిల్లా రోడ్ షోలకు వేలాదిగా తరలి రండి**
**మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు**

జూలూరుపాడు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి
తెలంగాణ సారథి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను విజయవంతం చేయాలని మాజీ జూలూరుపాడు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు పిలుపునిచ్చారు. ఈ నెల 30, తేదీ కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న రోడ్షోలకు ఆయా జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు మహోద్యమాన్ని




నడిపిన రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను సాకారం చేశారని, పదేళ్లపాటు అద్భుత పాలన అందించారని గుర్తుచేశారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ నాయకుల మోసపు వాగ్దానాలకు ప్రజలు కొంత గందరగోళానికి గురి కావడంతో అధికార మార్పిడి జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చకపోవడంతో ఆ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు, తీవ్ర కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్ర చేపట్టారని వివరించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధినేత బయలుదేరారని, మంగళవారం కొత్తగూడెం, జిల్లాలో రోడ్షోల్లో ఆయన ప్రసంగించనున్నారని వివరించారు. ఈ బస్సుయాత్రను, రోడ్షోను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్

బోనకల్, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:
ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏలాంటి అ వా ం ఛ ీ నీ య ం సంఘటనలు జరగకుండా జిల్లాకు ప్రత్యేక పోలీస్ అధికారిగా నియమించిన ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎలక్షన్ కోడ్ నియమావళి అమల్లోకి వచ్చిన అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన పలు రికార్డులను పరిశీలించారు.




ఎలక్షన్ కోడ్ పూర్తీ అయ్యేవరకు కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని వాటిని పూర్తీ స్థాయిలో అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాశ్,మధిర సీఐ మధు, ఎస్సై కె మధు బాబు ఉన్నారు.

## రైతుల పేరుతో చెరువు మట్టి అనుమతులు

### రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టి తరలింపు పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

బోనకల్, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:
ప్రభుత్వం నిబంధన పక్కన పెట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి కొందరు మట్టి వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగా ప్రభుత్వ అధికారుల నుంచి రైతుల పేరుతో అనుమతుల తీసుకోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టిని యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. మండలంలోని రావినూతల, పెద్దబీరవల్లి,మరికొన్ని గ్రామల చెరువు మట్టిని 20 రోజుల నుండి విచ్చలవిడిగా చెరువులో గోతులు పెడుతూ ట్రాక్టర్ల సహాయంతో మట్టిని వేరొక ప్రాంతానికి తరలించి డబ్బులను వెనకేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం కొంతమంది ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి వ్యాపారస్తులు అధికారులతో మధ్య ఏదైనా ఒప్పందం కుదిరిందా.. అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల పేరు చెప్పి మట్టి తరలింపు...**
మట్టి వ్యాపారస్తులు ఎవరికైతే మట్టి అవసరం ఉంటుందో వారిని గుర్తిస్తారు. దూరాన్ని బట్టి రేటును ఫిక్స్ చేసుకుంటారు. ట్రాక్టర్కు ఒక రేటు మాట్లాడుకుంటారు. ఆ తర్వాత మట్టిని వారికి తోలుతారు.ఎవరైనా వచ్చి అడిగితే రైతుల పేరు చెప్పి మట్టిని తరలిస్తామని చెబుతారు. చెరువు మట్టిని రైతులు తోలుకునేందుకు ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది .దీనిని కొందరు సాకుగా



చూపుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు వందల టిప్పుల్లో మట్టిని తరలిస్తు ప్రతి ఒక్కరూ మట్టి వ్యాపారం చేస్తూ రైతుల పంట పొలాలకు అని చెబుతూ ఒక మట్టి దందాను నడిపిస్తున్నారు. వాస్తవానికి కొంతమంది రైతులకు మట్టిని తోలుతున్న పక్కన గల వారి ద్వారా వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

**ఇష్టానుసారంగా తవ్వకాలు..**
చెరువు మట్టిని తరలించేందుకు వ్యాపారస్తులు జేసీబీలు, క్రేన్ల సహాయంతో వారికి అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ గోతులు తవ్వి మట్టిని తీసి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని మరొక చోటకు తరలిస్తున్నారు. ఈ ట్రాక్టర్ డ్రైవర్లు అధిక ట్రిప్పులు పడాలనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో నడుపుకుంటూ వెళ్తున్నారు. ఈ మట్టిని తరలించే ప్రాంతానికి వెళ్లాలంటే ప్రధాన రహదారిపై వెళ్ళాలి.ఈ రహదారిపై నిత్యం అనేక వాహనాలు తిరుగుతుంటాయి. ట్రాక్టర్లు తిరగడం వలన ఆ మట్టి ట్రాక్టర్ల ట్రాలీ నుంచి రోడ్డుపై పడటం అలాగే ట్రాక్టర్ తిరగడం వలన దుమ్ము ధూళి పడి ఆ రోడ్డుపై వెళ్లే వాహన దారులు తీరు ఇబ్బందులకు గురవుతున్నారు.

**గుంటలు లోతుగా పెట్టడం వల్ల ప్రమాదం..**
ప్రస్తుతం చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా గుంతలు పెట్టి మట్టిని ఎత్తడం జరుగుతుంది. ఇలా చేయడం వలన చెరువులో నీళ్లు చేరితే అందులో ఎక్కడ గుంటలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు. అలాగే మత్స్య సొసైటీ సభ్యులు చాపలు పోసి మళ్లీ వాటిని పట్టాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేయడం వల్ల పశువులు నీళ్ళకు వెళ్లి ఆ గుంటలో పడే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటినీ ఆలోచించకుండానే వ్యాపారస్తులు వారి స్వలాభం కోసం ఇలా మట్టిని గుంటలు పెట్టి మరి ఎత్తడం జరుగుతుంది.

**పట్టించుకోని మండల అధికారులూ**
మండల పరిధిలో చెరువుల నుంచి మట్టి తోలేందుకు అనుమతులు కొంతమంది తీసుకుంటున్నారు.మరి కొంతమంది మాత్రం ఎటువంటి అనుమతుల లేకుండా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన వారు ఏ మాత్రం సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం పట్ల పిర్యాదు దారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈరోజు మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తనకు తెలియదని వెంటనే అధికారులను పంపించి ఆపివేస్తామన్నారు. ఇదే విషయమై స్థానిక ఇరిగేషన్ డీఈ తమ్మరపు వేంకటేశ్వర్లు వివరణ కోరగా రైతుల పేరుతో మట్టిని వేంచర్లకు తోలితే వారి అనుమతుల రద్దు చేస్తామని అన్నారు అని కానీ ఎక్కడా అలా చేసిన దాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు.

## బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

మొదటిపేజీ తరువాయి..

నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. చివరకు కాంగ్రెస్ పార్టీలే చేరిపోయారు. నల్గొండ నుంచి



ఈసారి గుత్తా తన కొడుకు అమిత్ ను బరిలోకి దింపాలని ప్లాన్ చేశారు. అయితే నేతల మధ్య విభేదాలతో వెనక్కి తగ్గిపోయారు. తాజాగా గుత్తా చేసిన వ్యాఖ్యలు కారు పార్టీలో తీవ్ర కలకలం రేపాయి. రేపోమాపో గుత్తా సుఖేందర్‌రెడ్డి సొంత గూటికి వెళ్లిపోవచ్చని నేతలు అంటున్నారు. ఇందులోభాగంగా గుత్తా కొడుకు అమిత్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం ఉదయం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీతో అమిత్ భేటీ అయ్యారు. ఆయన వెంట మంత్రి కోమటిరెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్‌చౌదరి ఉన్నారు. అక్కడ నుంచి నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. నేతలు పార్టీలోకి రావడంపై ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణ నేతలకు క్లారిటీ ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలోకి వచ్చే నేతలను ఆపొద్దని పక్షం రోజుల కిందట కేసీ వేణుగోపాల్ నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అమిత్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారని అంటున్నారు. అయితే గుత్తా రావచ్చని కాకపోతే నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ లోని మరో వర్గం అడ్డుకుంటోందన్న వాదన లేకపోలేదు. హైకమాండ్ చెప్పిన తర్వాత నేతలు అడ్డుకునే ప్రసక్తే లేదని అంటున్నారు పలువురు నేతలు. ఎన్నికలకు కేవలం దజను రోజులు మాత్రమే ఉన్నాయి. ఈలోగా కారు నుంచి ఇంకెంత మంది నేతలు బయటకు వస్తారో చూడాలి.

## కెన్యాలో ఘోర ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

వర్షాలు కురుస్తున్నాయి. వీటి కారణంగా అక్కడ ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన డ్యామ్ లు, నదులు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని డ్యామ్ లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ



క్రమంలో తాజాగా పశ్చిమ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ లోని కిజాబె డ్యామ్ నీటి ఉధృతి ఎక్కువ అవ్వడంతో కొట్టుకుపోయింది. దీంతో అందులోని నీరంతా ఒక్కసారిగా దిగువ గ్రామాల్లోని పోటెత్తింది. ఒక్కసారిగా డ్యామ్ లోని నీరు పొంగుకు రావడంతో సుమారు 42 మంది నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించారు. ఈ విషయాన్ని నకురు కౌంటీ గవర్నర్ సుసాన్ కిహికా తెలిపారు. నీటి ఉధృతికి దిగువ ప్రాంతాల్లోని పలు ఇళ్లు, రోడ్లు కొట్టుకుపోయి.. చాలా ప్రాంతాలు బురదలో చిక్కుకున్నాయి. ఇటువంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు వెల్లడించారు. అయితే గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 100 మందికిపైగా మరణించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది.

## బ్యాలెన్స్ కోల్పోయిన హెలికాప్టర్

### అమిత్‌షాకు తప్పిన పెను ప్రమాదం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: బీహార్ బెగుసరాయ్‌లో హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ బ్యాలెన్స్ కోల్పోవడంతో సోమవారం పెను ప్రమాదం తప్పింది. లోక్



సభ ఎన్నికల్లో భాగంగా అమిత్ షా బెగుసరాయ్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా కాశ్మీర్ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాశ్మీర్ మాది. కశ్మీర్‌తో రాజస్థాన్, బీహార్‌లకు సంబంధం ఏంటని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రెస్, లాలూ యాదవ్‌లు 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని తమ అక్రమ సంతానంగా చూసుకుంటున్నారు. ప్రధాని మోదీ రెండోసారి ప్రధాని అయ్యాక ఈ ఆర్టికల్‌ను రద్దు చేశారు" అని అన్నారు.

## మోడీ చెప్పేవాన్ని అబద్ధాలే

### ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
### కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నాజీ రాజకీయ వేత్త అయిన జోసెఫ్ గోబెల్స్‌ను మోడీ స్ఫూర్తిగా తీసుకున్నారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ (సోమవారం) ఆయన ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు. మీకు ఒక అబద్ధాన్ని చెప్పి దానిని పదే పదే పునరావృతం చేయడం ద్వారా చివరికి ప్రజలు దానినే నమ్ముతారని గోబెల్స్ వ్యాఖ్యానించేవారని ఆయన చెప్పారు. కాబట్టి, రాజకీయ శాస్త్రంలో ఎంఏ పూర్తి చేసిన మోడీ ఖచ్చితంగా గోబెల్స్ ప్రచార విలువను చదివి ఆయన నుంచి స్ఫూర్తి పొందే ఉంటాడని విమర్శించారు. అందుకే దేశం మొత్తం తిరిగి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని జైరాం రామేశ్ చెప్పుకొచ్చారు.కాగా, ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనే మోడీ ఓ మాజీ ప్రధానిపై, కాంగ్రెస్ న్యాయ పత్రమై సిగ్గులేకుండా అబద్ధాలు చెప్పారని జైరాం రమేశ్ వెల్లడించారు. అసత్యమేవ జయతే అనేది ఎల్లప్పుడూ ప్రధాని మోడీ నినాదం అని ఆరోపలు చేశారు. ఆయన మాట్లాడుతున్న మాటలే దీన్ని పదేపదే రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు. మోడీ మాట్లాడిన ప్రతిసారీ సత్యం కనుమరుగైపోతుందని వెల్లడించారు. కానీ, నరేంద్ర మోడీ ఎన్ని అబద్దాలు చెప్పినా దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమికి స్పష్టమైన ఆధిక్యం రావడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ధీమా వ్యక్తం చేశారు.

### నరేంద్ర మోడీ అజ్మీరా సీతారామ్ నాయక్‌ను
# ఆశీర్వదించండి



మొదటిపేజీ తరువాయి..

స్ఫూర్తితో రైతులు, పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యువతకు ఉపాధి సాధికారతకు కృషి చేస్తామని యువతను వ్యాపార రంగంలో ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆర్థిక సాయం పెంచి అన్నిరకాల పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని ఆయన తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని, టీఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనతో తుడిచి పెట్టుకుపోయిందని ఆ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఒకే దేశం ప్రజలంతా ఒక్కటేనని బీజేపీ విశ్వసిస్తుందని దేశంలోని అన్నివర్గాల అభివృద్ధికి బీజేపీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బంజారా సామాజిక వర్గానికి చెందిన ఎంపీ అభ్యర్థి ఆదివాసీ ప్రజల కష్టాలు తెలిసినవాడు, అన్నివర్గాల ప్రజల అవసరాలు తీర్చాలంటే బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. 500 యేండ్ల రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కల సాకారం చేసిన మోడీకి మీ అమూల్యమైన ఓటును బహుమతిగా ఇవ్వాలని, కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చే బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**-బీజేపీకి అవకాశం ఇవ్వండి : అజ్మీరా సీతారాం నాయక్**

ఈసారి ఓటేసి నన్ను గెలిపిస్తే మహబూబాబాద్ పార్లమెంటు ప్రతిష్టను ఢిల్లీలో వినిపిస్తానని మహబూబాబాద్ లోక్ సభ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారామ్ నాయక్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మహబూబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని ఆయన అన్నారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ ఆశిస్సులతో పార్లమెంట్ పరిదిలో రైతులు, పేదల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ ఎన్నికల బహిరంగ సభకు వివిధ నియోజకవర్గాలకు చెందిన ఆ పార్టీ శ్రేణులు అభిమానులు వేలాది గా తరలి రావడంతో బీజేపీ జనజాతర సభ సక్సెస్ అయింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మార్తినేని ధర్మారావు, మహబూబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు, బిజెపి మహబూబాద్ ప్రభారి నూకల వెంకట్ నారాయణ, వృద్ది రాజు రామ్ చందర్ రావు, యాప సీతయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మంజుల, ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దార ఇందు భారతి,జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, జిల్లా కార్యదర్శి చిట్టీమల్ల శ్రీను మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ పల్లె సందీప్, వెన్నమళ్ళ సందీప్ మల్లం యస్వంత్ చుక్కల నరేష్, తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్రంలో భయంకర
# అనిశ్చితి



మొదటిపేజీ తరువాయి..

మూడున్నర కోట్ల టన్నుల వడ్లు పండించిన తెలంగాణ పంజాబ్ తో పోటీ పడిందని, ఆ వడ్లు రైతుల వద్దనుండి కొనకపోతే డిల్లీలో ధర్నా చేసిన ఘనత బిఆరెస్ ప్రభుత్వానిదని తెలిపారు... 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ధాన్యం సేకరించామన్నారు.. గోదావరి, కృష్ణమ్మ లను కర్ణాటక కు తరలించే కుట్ర జరుగుతుంటే ఇక్కడ దద్దమ్మలు ఒక్కరు మాట్లాడ లేకపోతున్నారని ఎద్దేవా చేశారు...ఖమ్మం జిల్లా కు గోదావరి ఒక్కటే జీవనదని, ఉమ్మడి జిల్లా ప్రయోజనాలకోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని కేసిఆర్ అన్నారు... రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు కావాలి తప్ప ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలు అవసరం లేదన్నారు... రాష్ట్రం లో 12 ఎంపీ సీట్లు సాధించి, కొత్త ప్రభుత్వంలో కీలకం కానున్నామని తెలిపారు... కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని, 400 సీట్లు ఆశ పెట్టుకున్న బిజెపి 200 దాటే పరిస్థితి లేదని జోస్యం చెప్పారు.. చేతకాని, చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణ కు లాభం లేదని, గోదావరి, కృష్ణా నదులను దక్కించుకోవాలంటే బిఆరెస్ తోనే సాధ్యం అన్నారు.. ఒక్కడిగా మొదలైన ప్రస్థానం తెలంగాణ తెచ్చేదాకా కొనసాగిందని, ఖమ్మం జైలులో నన్ను పెడితే ఇక్కడి వామపక్ష, విద్యార్థి సంఘాలు ఎంతో ఆదరించాయని తెలిపారు... అడ్డగోలు హామీలిచ్చి కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను దగా చేసిందని ఆగ్రహించారు... నిజమైన సంక్షేమం నందమూరి తారకరామారావు తోనే సాధ్యమైనదని, మళ్ళీ అంతటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్రంలో బిఆరెస్ ప్రభుత్వం కొనసాగించిందని చెప్పారు కేసిఆర్... రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, రైతు భరోసా లాంటి పథకాలు ఏటుపోయినాయి అంటూ ప్రశ్నించారు.. 5ఎకరాలు దాటిన వారికి రైతు బంధు బంద్ పెడ్తున్నారని, వాళ్ళు కోటీశ్వరులైనట్లేనా అని ఎద్దేవా చేశారు... రైతు బంధు అడిగితే చెప్పులతో కొడ్తామన్నారని, రైతుల చెప్పులు ఇంకా గట్టిదనం ఎక్కువని హెచ్చరించారు.. తొమ్మిదేళ్ళు నిరంతరాయ కరంటు ఎటుపోయినట్లో, ఉస్మానియా కాలేజ్ లో నీళ్ళియ్యలేని పరిస్థితి 4నెలలలోనే దాపురించిందనారు కేసిఆర్... ఇక్కడున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వట్టి విక్రమార్కే అన్నారు... డిశంబర్ 9న 2లక్షల రుణమాఫీ అని ఇప్పుడు అగస్ట్ 15 కు వాయిదా వేశారన్నారు... రాజీనామా తో హరీష్ రావు వస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడెళ్ళారని ప్రశ్నించారు... మొన్నటి దాకా వరికోతలు ఉన్న రాష్ట్రంలో కరంటు కోతలు మొదలయ్యాయని, రాష్ట్రంలో భయంకర అనిశ్చితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు...490 అడుగుల వరకూ తెలంగాణ కు నీళ్ళిచ్చిన ఘనత బిఆరెస్ ప్రభుత్వానిదని, 510 అడుగుల నీళ్ళు సాగర్ లో ఉన్నా పంటలు ఎండపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని, నీళ్ళ మంత్రి, వ్యవసాయ మంత్రి ఏటుపోయారని ఆగ్రహించారు.. ఖమ్మం కొత్తగూడెం జిల్లాలకు రెండు మెడికల్ కాలేజీలు ఇచ్చామని, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి పోయిందని , నామా వివాద రహితుడని , ఆయన్ను గెలిపిస్తే కేంద్రమంత్రి అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.. యువత మరొక్క సారి ఆలోచించాలని కోరారు..

**పార్లమెంట్ లో తెలంగాణ వాణి వినిపిస్తా... నామా**

బిఆరెస్ ఎంపీలు మాత్రమే అప్పుడూ, ఇప్పుడు ప్రజల సమస్యల కోసం కొట్లాడుతారని ఖమ్మం బిఆరెస్ పార్లమెంట్ అభ్యర్థి నామా అన్నారు... తెలంగాణ ప్రయోజనాలు కాపాడలాంటే, మళ్లీ బిఆరెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు... ఖమ్మం ప్రజలు నన్ను గెలిపిస్తే, పార్లమెంట్ నాయకుడిని చేసిన ఘనత కేసీఆర్ దని ఆయన తెలిపారు... రైతులకు మేలు చేసే అనేక కార్యక్రమాలను తెలంగాణలో బిఆరెస్ ప్రభుత్వము చేసిందని, 50వేల కోట్ల నిధులను వెచ్చించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు... తెలంగాణ రైతులు పండించిన పంట కేంద్రం కొనకపోతే పార్లమెంట్ లో గొంతెత్తిన ఘనత బిఆరెస్ ఎంపీలదన్నారు... జిల్లా ప్రజలు మరొక్కసారి తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నామా నాగేశ్వరరావు... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమిత్‌షాకు సంబంధించి
# ఫేక్ వీడియో..



మొదటిపేజీ తరువాయి..

అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది. ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

మొదటిపేజీ తరువాయి..

అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.




## హైదరాబాద్‌లో నీటి కొరత తీవ్రం

మొదటిపేజీ తరువాయి..

ఉస్మానియా యూనివర్శిటీలో నీటి కొరత ఉందని ఆదివారం విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. లేడీస్ హాస్టల్‌లో నీళ్లు విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై అధికారులను నిలదీస్తు ధర్నాలు చేశారు. అమ్మాయిలకు సవా లక్ష సమస్యలు ఉంటాయని నీళ్లు సరఫరా చేయకుంటే ఎలా అంటూ విద్యార్థినులు నిలదీశారు. అధికారులు, ప్రభుత్వం తీరుకు నిరసనగా ఆందోళన బాటపట్టారు. నీళ్లు లేవని చెబితే వెయ్యిమందికి అయ్యేలా ట్యాంకర్లు పంపించారని అవి ఎవరికీ సరిపోవడం లేదని వాపోయారు. విద్యార్థుల్లో నీటి కొరత ఆందోళనలు ఎక్కువ కావడంతో పరిస్థితి చేయిదాటిపోతుందని గ్రహించి హాస్టల్స్, మెస్ మూసి వేస్తున్నట్టు వా÷–డగ్గ÷న్



ప్రకటించారు. దీనిపై విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. పోటీ పరీక్షలు ఉన్న టైంలో ఉన్నఫళంగా వెళ్లిపోమంటే ఎక్కిడి వెళ్తామని ప్రశ్నిస్తున్నారు. ఇటు విద్యార్థుల ఆందోళన, అటు వా÷–డగ్గ÷న్ ప్రకటన రెండూ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అటు ప్రతిపక్షాలు కూడా విద్యార్థులకు అండగా ఉంటున్నాయి. అసలే వేసవి కంటే ఎన్నికల కాలం కాబట్టి ఈ సమస్య మరింత తీవ్రం అయ్యేలా ఉందనే టాక్ వినిపిస్తోంది.

## విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. "మేము ఇప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. విమానాశ్రయంలో భద్రతను పెంచాము, అయితే విమాన కార్యకలాపాలు ప్రభావితం కావు" అని విమానాశ్రయ డైరెక్టర్ %ూఋ% ధనంజయరావు తెలిపారు. రాజస్థాన్‌లోని జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కూడా ఈ ఉ



దయం ఈమెయిల్ వచ్చింది. సెర్చ్ ఆపరేషన్ తర్వాత ఇప్పటివరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదు. "కేసులో ప్రమేయం ఉన్న నిందితులను గుర్తించడానికి మేము వివిధ రాష్ట్రాల్లోని మా సహచరులతో మాట్లాడుతున్నాము. నగర పోలీసు సాంకేతిక విభాగం కూడా ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోంది" అని ఒక అధికారి తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్ ఘోర రోడ్డుప్రమాదం..

### ఆగిఉన్న కారును ఢీ కొట్టిన్న ట్రక్కు
### 10 మంది మృతి, 23 మందికి గాయాలు

బెమెతర,ఏప్రిల్29: ఛత్తీస్ గఢ్ లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బెమెతర హైవేపై ఆగిఉన్న కారును ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా.. 10 మంది మరణించారు. మరో 23 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. క్షతగాత్రులను రాయ్ పూర్ ఎయిమ్స్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రులంతా తిరయ్య గ్రామంలో జరిగిన ఒక ఫ్యామిలీ ఫంక్షన్ కు వెళ్లొస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు.. హైవేపై ఆగి ఉన్న కారును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. కర్ణాటకలో జరిగిన రథం ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. విజయపుర జిల్లాలో లచ్యన గ్రామంలో ఆదివారం ఓ ఆలయం వద్ద రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఉత్సవంలో ఇద్దరు వ్యక్తులు రథ చక్రాల కిందపడి మరణించారు. మృతులు బందు కటకదొండ (35), సోబు షిండే (55)గా గుర్తించారు. గ్రామంలోని ఆరాధ్యదైవం శ్రీ సిద్దలింగ మహారాజుకు చెందిన రథాన్ని తిలకించేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. తొక్కిసలాట జరగడంతో కొందరు రథచక్రాల కింద నలిగిపోయారు. ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలవ్వగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

## దేశ ప్రజల ఆలోచనలు మార్పు

### బిజెపికి ఓటు ఎందుకేయాలన్న చర్చ.. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సచిన్ పైలట్



రాయ్‌పూర్,ఏప్రిల్29: దేశవ్యాప్తంగా ప్రజల ఆలోచనల్లో మార్పు కనిపిస్తోందని ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సచిన్ పైలట్ అన్నారు. ఈసారి ఛత్తీస్‌గఢ్ లో బీజేపీ కంటే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'దేశ ప్రజల ఆలోచనల్లో మార్పు కనిపిస్తోంది. బిజెపికి రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటుకు పూర్తి మెజారిటీ ఇచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను నిలుపుకోలేదని ప్రజలు చెబుతున్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ మార్పు కనిపిస్తోంది. పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉండబోతోంది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో ఈ పోటీ ఎక్కువగా ఉంది. ఛత్తీస్‌గఢ్ బీజేపీ కంటే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని కచ్చితంగా చెప్పగలను' అని సోమవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ పైలట్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్‌గఢ్‌లో ఎప్పుడూ మెజారిటీ సీట్లు తెచ్చుకోలేదని, అయితే ఈసారి అభ్యర్థుల ఎంపిక, ప్రచారం, మేనిఫెస్టో, వ్యూహాలు కాంగ్రెస్‌కు పాజిటివ్ ఫలితాలను ఇవ్వనున్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఫలితాలపై ఎంతో ఉత్సుకతతో ఉన్నారని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాల్లో మూడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. రెండో విడతలో రికార్డు స్థాయిలో 76.24 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడత పోలింగ్ మే 7న జరుగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 9 సీట్లు బీజేపీ గెలుచుకోగా, కాంగ్రెస్ 2 స్థానాల్లో గెలుపొందింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967